నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 12-5-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 211 పేజీలు:6 వెల: రూ.1/-

ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని ఆసుపత్రికి తీసుకెళ్లిన వైరా ఏసీపీ

ఖమ్మం, మే11: (నేటినిజం ప్రతినిధి): ప్రమాదంలో గాయపడిన వారిని అటుగా వెళుతున్న వైరా ఏసీపీ రహెమాన్ తమ సిబ్బందితో కలసి సహాయం చేసి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణ మారి గాలి దుమారంతో పాటు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం పడటంతో వందనం , కొదుమూరు మార్గం మధ్యలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ వంతెన పనుల క్రమంలో సమీపంలో వున్న విద్యుత్ లేని కరెంట్ స్థంబం ప్రమాదవశాత్తు పనిచేస్తున్న కార్మికులపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు.

అదే సమయంలో చింతకాని వైపు వెళ్తున్న వైరా ఏసీపీ గారు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని, ప్రమాదానికి గురైన ఉత్తరప్రదేశ్ చెందిన బాబ్లు ను వద్దకి వెళ్లి స్వయంగా క్షతగాత్రులను తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మానవత్వాన్ని చాటుకున్న వైరా ఏసీపీని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అభినందించారు.

రాజస్థాన్, అబురోడ్‌లోని బ్రహ్మ కుమారీల శాంతివన్ కాంప్లెక్స్‌ని సందర్శించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే11:రాజస్థాన్, అబు రోడ్ లో ఉన్న బ్రహ్మకుమారీల శాంతివన్ కాంప్లెక్స్ ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు సందర్శించారు. సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రి, శివమణి వృద్ధాశ్రమం రెండో దశ, నర్సింగ్ కళాశాల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనను కూడా ప్రధానమంత్రి తిలకించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, బ్రహ్మకుమారీల శాంతివన్ కాంప్లెక్స్ ని అనేక సందర్భాల్లో సందర్శించే అవకాశం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. తాను ఆ ప్రాంతాన్ని సందర్శిస్తున్నప్పుడల్లా ఒక ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని ఆయన చెప్పారు. గత కొన్ని నెలల్లో బ్రహ్మకుమారీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం ఇది రెండోసారి అని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జల్-జన్-అభియాన్ ను ప్రారంభించే అవకాశాన్ని ప్రధానమంత్రి గుర్తు చేసుకుంటూ, బ్రహ్మ కుమారీ స్ సంస్థతో తనకు గల నిరంతర అనుబంధం గురించి, పరమపిత ఆశీర్వాదం, రాజ్య యోగిని దాదీజీ యొక్క ఆప్యాయత గురించి ఆయన ఘనంగా చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రికి శంకుస్థాపన చేశామని, అలాగే శివమణి వృద్ధాశ్రమం, నర్సింగ్ కళాశాల విస్తరణ పనులు జరుగుతున్నాయని ప్రధానమంత్రి తెలియజేశారు. ఇందుకు బ్రహ్మకుమారీస్ సంస్థను ఆయన అభినందించారు.

అమృత్ కాల్ యొక్క ఈ యుగంలో అన్ని సామాజిక, మతపరమైన సంస్థలు పెద్ద పాత్ర పోషించాలని ప్రధానమంత్రి అన్నారు. "ఈ అమృత్ కాల్ దేశంలోని ప్రతి పౌరునికి కర్తవ్య కాలం. దీనర్థం మనం మన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి", అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. సమాజం, దేశ ప్రయోజనాల కోసం మన ఆలోచనలు, బాధ్యతల విస్తరణతో పాటుగా ఇది కొనసాగాలని, ఆయన పేర్కొన్నారు. బ్రహ్మకుమారీలు ఒక సంస్థగా సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తారని, ఆయన చెప్పారు. సైన్స్, విద్య, సామాజిక అవగాహనలను ప్రోత్సహించడంలో వారి పాత్ర గురించి కూడా ఆయన వివరించారు. ఆరోగ్యం, సంరక్షణ రంగంలో వారి కృషిని కూడా ఆయన ప్రశంసించారు.

పేద వర్గాల్లో వైద్య చికిత్స పొందాలనే భావనను వ్యాప్తి చేయడంలో ఆయుష్మాన్ భారత్ పాత్ర గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ''దేశం ఆరోగ్య నదుపాయాల పరివర్తనకు లోనవుతోంది'' అని, పేర్కొన్నారు. పేద పౌరులకు ప్రభుత్వంతో పాటు, ఇది ప్రైవేటు ఆసుపత్రుల తలుపులు కూడా తెరిచిందని, ఆయన తెలియజేశారు. ఇప్పటికే 4 కోట్ల మందికి పైగా పేద రోగులు ఈ పథకం కింద ప్రయోజనాలను పొందారని, వారికి 80 వేల కోట్ల రూపాయలు ఆదా చేయడంలో ఏ పథకం సహాయపడిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా, జన్ ఔషధి పథకం పేద, తరగతి రోగులకు సుమారు 20 వేల కోట్ల రూపాయలను ఆదా చేసింది. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బ్రహ్మకుమారీల యూనిట్లను ఆయన ఈ సందర్భంగా కోరారు.

దేశంలో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది కొరతను పరిష్కరించడానికి దేశంలో సంభవించిన అపూర్వ పరిణామాల గురించి ప్రధానమంత్రి వివరిస్తూ, గత 9 ఏళ్లలో సగటున ప్రతి నెలా ఒక వైద్య కళాశాల ప్రారంభించినట్లు, తెలియజేశారు. 2014 సంవత్సరానికి ముందు దశాబ్ద కాలంలో 150 కంటే తక్కువ వైద్య కళాశాలలు ప్రారంభం కాగా, గత 9 ఏళ్లలో ప్రభుత్వం 350కి పైగా వైద్య కళాశాలలను ప్రారంభించిందని, ఆయన ఎత్తిచూపారు. 2014 సంవత్సరానికి ముందు, ఆ తర్వాత పోలికను వివరిస్తూ, దేశంలో ప్రతి సంవత్సరం ఎం.బి.బి.ఎస్. కోసం దాదాపు 50 వేల సీట్లు ఉండేవని, అయితే ఇప్పుడు, ఆ సంఖ్య, ఒక లక్షకు పైగా పెరిగిందనీ, అదేవిధంగా, పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్య దాదాపు 30 వేల నుంచి, ఇప్పుడు 65 వేలకు పెరిగిందనీ, ప్రధానమంత్రి తెలియజేశారు. "ఉద్దేశాలు స్పష్టంగా ఉన్నప్పుడు, అదేవిధంగా, సామాజిక సేవా భావం ఉన్నప్పుడు, అటువంటి తీర్మానాలు తీసుకోబడతాయి, అవి నెరవేరుతాయి", అని ఆయన అన్నారు.

కర్నాటకలో కాషాయ సర్కార్ కనుమరుగు.. లౌకిక శక్తులకు పట్టం : శరద్ పవార్

ముంబై, మే11: కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ పార్టీని ప్రజలు సాగనంపి సెక్యులర్ ప్రభుత్వానికి పట్టం కడతారని ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ ఆశాభావం వ్యక్తం చేశారు. కర్నాటక పోరులో బీజేపీకి భంగపాటు తప్పదని అన్నారు. బిహార్ సీఎం, జేడీ(యూ) చీఫ్ నితీష్ కుమార్‌తో గురువారం ముంబైలో శరద్ పవార్ భేటీ అయిన అనంతరం ఇరువురు నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

దేశంలో నెలకొన్న పరిస్థితిని చూసిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు విపక్షాలు ఏకతాటిపైకి రావడం కీలకమని పవార్ స్పష్టం చేశారు

. విపక్షాలు కలిసికట్టుగా పనిచేస్తే దేశం కోరుకుంటున్న ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందుకు తీసుకురాగలుగుతామని బీహార్ సీఎం నితీష్ కుమార్ అన్నారు. విపక్షాలు ఏకమైతే దేశ ప్రయోజనాలకు మేలు జరుగుతుందని చెప్పారు.

పలు రాజకీయ పార్టీలతో తాము సంప్రదింపులు జరిపామని, మరోసారి తాము కలిసి ఈ దిశగా మరిన్ని నిర్ణయాలు తీసుకుంటామని నితీష్ కుమార్ పేర్కొన్నారు

. పవార్ తమ పార్టీ కోసం కాకుండా దేశం కోసం పనిచేయాలని తాను కోరినట్టు తెలిపారు. ఇక నితీష్ అంతకుముందు ఉద్ధవ్ ఠాక్రేను ముంబైలోని మాతోశ్రీలో కలిశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విపక్షాలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు నితీష్ గత కొద్దిరోజులుగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

లక్ష్మీ నరసింహస్వామి పునః ప్రతిష్టాపన

కామారెడ్డి, మే11: (నేటినిజం ప్రతినిధి): మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలోజరిగిన శ్రీలక్ష్మీనరసింహస్వామి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీషబ్బీర్ గారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ దేవుని ముందు అందరూ సమానులే అని,లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ పునర్ ప్రతిష్ట మహోత్సవానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలునరసింహస్వామి వారి ఆశీస్సులు మనందరిపై ఉంటాయనిప్రజలందరూ సుఖనంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నాను అన్నారుకాంగ్రెస్ హయాంలో దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ బాగా జరిగిందని చెప్పారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం షబ్బీర్ అలీ గారి సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగిందిప్రతిష్ఠాపన పూర్తి కావడంతో ఇక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు ప్రజలకు దర్శనం ఇస్తారని చెప్పారు. అందరూ ఆ దేవుడిని దర్శించుకొని, తరించాలని సూచించారు. మన పాపాలు పోగొట్టి, పుణ్యాలు కలిగించే వాడే దేవుడు, అందుకే దేవుడు అందరివాడు అన్నారు. దైవ సన్నిధి ఆనందాన్ని పెంచుతుందని, అందరికి పంచుతుంది తెలిపారు.ఇంత గొప్ప కార్యక్రమానికి పూనుకున్న చుక్కాపూర్ గ్రామస్థులు అభినందనీయులు అని చెప్పారు. గ్రామస్తులు స్వామి వారి దయతో నాతో తీసుకోవాల్సిన పనులు ముస్లిం అని చూడకుండా నాకు అవకాశం ఇస్తున్నాడని పేర్కొన్నారు. ఈ మహత్కార్యానికి పూనుకు కున్న చుక్కాపూర్ ప్రజలకు అభినందనలు తెలిపారుఅలాగే రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అమాయకుల బలహీనతతోఆడుకుంటున్నాడు వచ్చే ఎన్నికల్లో అతనికి తగిన బుద్ధి చెప్పాలన్నారుకెసీఆర్ అహంకారాన్ని అణచి వేస్తూ రాజీలేని పోరు చేయడానికి అండగా నిలబడేందుకు మీరు సిద్ధం కండిరైతులకు గిరిజనులకు దళితులకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ కలిసి పోరాటం చేద్దాంస్వామివారి దయతో మీ అందరి అండదండలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది మన సమస్యలు మనవే వరిష్కరించుకుందాంఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి ,భీమ్ రెడ్డి . గణేష్ నాయక్ , చంద్రకాంత్ రెడ్డి,లింగారెడ్డి. ఐరేనిసందీప్ .చందు, ప్రవీణ్,సల్మాన్,బ్రహ్మానందరెడ్డి , శ్రీధర్, వెంకటేష్, రాజు నాయక్ ,గంగాధర్ జమేల్, తదితరులు పాల్గొన్నారు

ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం-తయారీ సంస్థల క్రమబద్ధీకరణ

-ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమము

ఖమ్మం, మే11: (నేటినిజం ప్రతినిధి): "ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం-తయారీ సంస్థల క్రమబద్ధీకరణ" క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈరోజు (శుక్రవారం) ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు భక్త రామదాసు కళాక్షేత్రం, పాత బస్ స్టేషన్ దగ్గర, ఖమ్మం నందు ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమము నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అష్ట లక్ష్మి ఎంటర్ ప్రైజస్, కార్తికేయ ఎంటర్ ప్రైజస్, బెస్ట్ ఇంజనీరింగ్ సంస్థల ద్వారా రోస్టర్ ఆయిల్ ఎక్సపెల్లర్, పల్వరైజర్, దాల్ మిల్, ఇండియన్ స్నాక్స్ మేకింగ్ ఎక్విప్మెంట్, అన్ని రకాల ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీలను ప్రదర్శించబడతాయన్నారు.

వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయ ఆధారిత యూనిట్లను నెలకొల్పేందుకు ఔత్సహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉత్సాహవంతులకు ఈ రోజునే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడునని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని ఔత్సహిక పారిశ్రామికవేత్తలు, నిరుద్యోగ యువత, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు.

నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కరు జీవమునానగెడి నర్సుల
సేవలు గుర్తించి సంఘ జీవనుల వెసన
పావన భావమ్ములతో
కావిం వగవవె నమస్సు కైవారములన్!!

(మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం..)

-రాధశ్రీ

సెల్:9494481210

గ్రీన్ ఇండియా ఛాలెంజ్.. మొక్కలు నాటిన కపిల్ శర్మ..

హైదరాబాద్, మే11:రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ప్రముఖ స్టార్ కమెడియన్ కపిల్ శర్మ మొక్కలు నాటారు. ముంబయిలోని గోరేగాన్‌లోని దాదాసాహెబ్ పాల్కే చిత్రాంగరి ఫిల్మ్ సిటీలో ఎంపీ జీ సంతోష్‌కుమార్‌తో కలిసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని కపిల్ శర్మ మొక్క నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన నవ్వులు శాశ్వతంగా ఉండాలంటే మొక్కలు నాటాలన్నారు. మనిషికి సరిపడా ఆక్సిజన్ దొరికినప్పుడు అందరూ ఆరోగ్యంగా ఉంటారని దాంతో ప్రతీ సంఘటనను పాజిటివ్‌గా తీసుకునే శక్తి మెదడుకు అందుతుందన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం ఎంతో ఉన్నత ఆశయంతో కూడుకున్నదన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన ఈ కార్యక్రమం తన మనసును కదిలిచిందన్నారు. 'మనం మన కోసం కాదు.. ఇతరుల కోసం కూడా' అనే భావనను తనలో కలిగించిందన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ నేలపై మన భవిష్యత్ తరాలు బాగుండాలని తలపెట్టిన ఓ అద్భుతమైన కార్యక్రమమని ప్రశంసించారు. దీన్ని ఓ కార్యక్రమంలా కాకుండా.. మన బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. యావత్ దేశ ప్రజలంతా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొనాలని తాను కోరుకుంటున్నానని, తన షోను వీక్షిస్తున్న ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ఎంపీ సంతోష్‌కుమార్ పచ్చని ఆశయానికి అండగా నిలువాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న ఎంపీ సంతోష్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే వర్షా కాలంలో ప్రతీ ఒక్కరు మొక్కలు నాటుతారని ఆశిస్తున్నట్లు కపిల్ శర్మ పేర్కొన్నారు.

మే 16న 'ధన్యవాద సభ' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సీఎం కేసీఆర్ హైదరాబాద్ లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించినందుకు, తెలంగాణ సచివాలయం కు బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంగా పేరు పెట్టినందుకు .. అలాగే, తెలంగాణ అమరవీరుల స్మృతి వనం ను నిర్మించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మే - 16న 'ధన్యవాద సభ' ను నిర్వహిస్తున్న సందర్భంగా రూపొందించిన 'చలో ఇందిరా పార్క్' వాల్ పోస్టర్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నివాసనీలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్ గజ్జల కాంతం, వివిధ కుల సంఘాలు ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, తెలంగాణ ప్రజాసంఘాల జె.ఎ.సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్ని , వేముల భాస్కర్, సంపత్ కుమార్ ,మోహన్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇటలీలోని మిలాన్‌లో భారీ పేలుడు..

న్యూఢిల్లీ, మే11:ఇటలీలోని మిలాన్‌లో భారీ పేలుడు ఘటన చోటుచేసుకుంది. దీంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటన అనంతరం పలు కార్లు మంటల్లో చిక్కుకున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం.. పార్క్ చేసిన వ్యాన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడ మంటలను అదుపులోకి తెచ్చేందుకు యత్నించింది. పేలుడు సంభవించిన తర్వాత అనేక వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయని.. ఒక వ్యక్తి గాయపడ్డారని అగ్నిమాపక దళం తెలిపింది. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి మరణాలు సంభవించినట్టుగా ఇప్పటివరకు నివేదించబడలేదు. ఆక్సిజన్ గ్యాస్ డబ్బాలను రవాణా చేస్తున్న వ్యాన్‌లో పేలుడు సంభవించినట్లు అనుమానిస్తున్నట్లు ఇటాలియన్ మీడియా తెలిపింది.

మావోయిస్టులకు డబ్బులు తరలిస్తున్న నలుగురు అరెస్టు.. రూ.76.57 లక్షలు స్వాధీనం

హైదరాబాద్, మే11:మావోయిస్టులకు డబ్బులు తరలిస్తున్న నలుగురు వ్యక్తులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసులు అరెస్టు చేశారు. మహదేవపూర్ రోడ్డులోని కాటారం ఫారెస్ట్ చెక్‌పోస్టు దగ్గర బుధవారం సాయంత్రం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో నిందితులు పట్టుబడ్డారని జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.76.57 లక్షల నగదుతో పాటు శామ్‌సంగ్ ట్యాబ్, మెడికల్ కిట్, జెలిటెన్ స్టిక్స్, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిందితులు ప్రయాణించిన స్కార్పియో (చిః 94 ఖ 4855) వాహనాన్ని సీజ్ చేశారు. పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



రోగుల పాలిటి 'సిస్టర్స్' నైటింగేల్ నర్సులు..!

(12 మే 'అంతర్జాతీయ నర్సుల దినం' సందర్భంగా)

ఆసుపత్రి కరోనా వార్డులో అవిశ్రాంతంగా సేవలు నిర్వహించిన నర్సులు రోగుల చికిత్సలో తమ ప్రాణాలను అడ్డుపెట్టడం, అదే కరోనా విషకోరలకు చిక్కి పలువురు నర్సులు తనువు చాలించిన వార్త మనందరి హృదయాలను కలిచి వేశాయి. వందల వేల రోగులకు స్వాంతన చేకూర్చే చిరునవ్వుల పలుకులు, కంటికి రెప్పలా కాపాడే ఆదర్శ సేవాతత్పరులు, అందరి బాధల్ని తన బాధలుగా భావించే ఆదర్శ అతివలు, రోగి చిరునవ్వును తలిచే వైద్యరంగ సైనికులు, ఆదరణలో శిఖరాగ్ర సమానులైన హెల్త్ వారియర్స్, తమ ప్రాణాలను సహితం పణంగా పెట్టి కూడా విధి నిర్వహణలు చేసిన శ్వేత వర్ణ నైటింగేల్ నర్సులు మహా ప్రళయ కష్టకాలంలో మానవాళికి ఆరోగ్య శ్వాసను అందించే వృత్తిలో నిమగ్నమై ఉన్నారు. అలుపెరుగని పోరాటం చేస్తూ, రోగులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, ప్రాణాలను కాపాడుటలో అహర్నిశలు శ్రమిస్తున్న నర్సులు మనందరికీ మానవరూపంలో ఉన్న దేవతలుగా కనిపిస్తున్నారు.

నర్సుల అమృత హస్త స్పర్శ:

వైద్య ఆరోగ్యశాఖలో గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రుల వరకు నర్సులు లేకుండా వైద్యం జరుగదు. వైద్యులే ప్రధానం అయినప్పటికీ, నర్సులు రోగులతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి, కుటుంబ సభ్యుల్లా కలిసిపోయి, వైద్య, వ్యక్తిగత సేవలను అందిస్తూ, మన స్వంత సిస్టర్స్'గా అద్వితీయ సేవలను అందిస్తున్నారు. కరోనా మహమ్మారి కమ్మిన విష మబ్బులను పారద్రోలే సైనికుల్లా నర్సులు ప్రజల మనస్సుల్ని చూరగొనడం చూసాం. వైద్యులు రోగ నిర్ధారణ, మందుల సిఫార్సు, ఆపరేషన్లు లాంటి ముఖ్య సేవలు అందించినా, నర్సుల నిరంతర ప్రమేయం లేకుండా వైద్యం పూర్తి కాదు. అన్ని ఉద్యోగాల్లోకి నర్సింగ్ వృత్తి అతి పవిత్రమైందని, విలువలతో కూడినదని అందరూ అంగీకరించాల్సిందే.

ఏ లేడీ విత్ ది ల్యాంప్:

వైద్యరంగంలో నర్సుల పాత్రను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏటా ఫ్లోరెన్స్ నైటింగేల్ (12 మే 1820 – 13 ఆగష్టు 1910) జన్మదినం సందర్భంగా 12 మే రోజున 'అంతర్జాతీయ నర్సుల దినం' ఘనంగా నిర్వహించుట జరుగుతున్నది. ఆధునిక నర్సింగ్‌కు పునాదులు వేసిన 'ఏ లేడీ విత్ ది ల్యాంప్'గా పిలువబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ 1850లో యుద్ధ క్షతగాత్రుల చికిత్సలో చేతుల పరిశుభ్రత, ఇతర నర్సింగ్ జాగ్రత్తలు తీసుకుంటూ మరణాలను 42 శాతం నుంచి 2 శాతం వరకు తగ్గించగలిగారు. నైటింగేల్ శతాబ్ది జన్మదినోత్సవాల సందర్భంగా 12 మే 1954తో ప్రారంభమైన ఈ నర్సుల దినోత్సవం, 1965 నుంచి అంతర్జాతీయంగా నిర్వహించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది అంతర్జాతీయ నర్సుల దినం–2023 నినాదంగా 'అవర్ నర్సెస్ : అవర్ ఫ్యూచర్' అనే సముచితమైన అంశాన్ని తీసుకొని ప్రపంచ దేశాలన్నీ ఘనంగా నిర్వహించడం ముదావహం.

అమూల్య వైద్య సేవలు:

'ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్' నేతృత్వంలో నిర్వహించబడే అంతర్జాతీయ నర్సుల వారోత్సవాల (09 మే నుంచి 15 వరకు) వేదికగా నర్సుల సేవలను కొనియాడడం, కృతజ్ఞతలు తెలపడం, బహుమతులు/పుష్పగుచ్ఛాలు/గ్రీటింగ్ కార్డులు అందించడం, శుభాకాంక్షలను తెలుపడం వంటి కార్యక్రమాలను చేయటానికి ప్రయత్నించాలి. తల్లి ప్రసవ వేదనను తన నొప్పిగా భావించి శిశు జననానికి చేయూతనిచ్చి, శిశువు ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణతో ప్రారంభమై మనిషి తుది శ్వాస వరకు ప్రతి అనారోగ్య సమయంలో ఆదుకునే నర్సులు ప్రతి వ్యక్తి జీవితంలో ప్రధాన భాగమై ఉంటారు. వైద్యరంగానికి వెన్నెముకగా నర్సులు 59 శాతం వైద్య సేవలను అందిస్తున్నారు. ఐరాస, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహించే నర్సుల దినం సందర్భంగా ఆధునిక నర్సుల సేవలు, శిక్షణలో శాస్త్రీయ మార్పులు లాంటి అంశాలపై దృష్టి సారిస్తారు. కరోనా విజృంభనతో నర్సింగ్ వృత్తి కొత్త సవాళ్ళను ఎదుర్కొన్నది. కోవిడ్–19 కోరల్లో చిక్కిన ప్రపంచ మానవాళికి నర్సులు అపురూప ప్రాణదాతలుగా కనిపించారు. పిపిఈ కిట్లు ధరించడం, కుటుంబాలకు దూరంగా పలు రోజులు ఆసుపత్రుల్లో ఉంటూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించడం లాంటి ప్రాణాపాయ విధులను ధైర్యంగా నిర్వహించిన నర్సులు సదా ప్రశంసనీయులే. రోగుల వేదనలు, రోదనలకు ఔషధాలుగా నర్సుల ప్రశాంత పలుకులు, అభయ హస్త స్పర్శలు పని చేస్తాయనేది వాస్తవం.

నర్సుల తీవ్ర కొరత:

ఐరాస అంచనా ప్రకారం 2030 నాటికి 18 మిలియన్ల సుశిక్షితులైన నర్సుల కొరత ఏర్పడుతుందని తేలింది. సమాజ ఆరోగ్య, జీవన ప్రమాణాలను మెరుగు పరిచే నర్సింగ్ వృత్తి భారతదేశంలో 1664లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ప్రారంభమైంది. నర్సింగ్ వృత్తి మహిళలకే వర్తిస్తుందని, పురుషులకు సరికాదనే అంధవిశ్వాసం భారత సమాజంలో నెలకొని ఉంది. భారత్‌లో ప్రతి వెయ్యి మంది జనాభాకు 1.7 నర్సులు (ఒక డాక్టర్‌కు 1,511 జనాభా) మాత్రమే ఉన్నారు. ప్రతి వెయ్యి జనాభాకు ముగ్గురు నర్సులు, ఒక డాక్టర్ ఉండాలని ఐరాస సూచిస్తున్నది. మన దేశంలో 3.07 మిలియన్ల రిజిస్టర్డ్ నర్సులు, 1.1 మిలియన్ల ఫార్మసిస్టులు, 1.2 మిలియన్ అల్లోపతిక్ డాక్టర్లు ఉన్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. ఐరాస వివరాల ప్రకారం ఇండియాలో నర్సుల కొరత అత్యధికంగా ఉందని, మన దేశం నుంచి అనేక మంది నర్సులు అమెరికా, ఇంగ్లాండ్, మిడిల్ ఈస్ట్ దేశాలను వలసలు వెళుతున్నారని తేలింది.

నర్సులకు విదేశీ ఆదరణ:

భారతీయ నర్సులకు విదేశాల్లో మంచి ఆదరణ ఉంది. కరోనా అలల చేదు అనుభవంతో తెలంగాణ ప్రభుత్వం తాజాగా 50 వేల మంది డాక్టర్లతో పాటు పెద్ద సంఖ్యలో నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలను యుద్ధ ప్రాతిపదికన తీసుకోవడానికి నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామంగా పేర్కొనవచ్చు. మానవాళి ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి అవిశ్రాంత వైద్య సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది, ముఖ్యంగా నర్సులను 'హెల్త్ వారియర్స్'గా గుర్తించి, వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలను తెలపడం మన కనీస బాధ్యత.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

గవర్నర్ తమిళి సైను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

హైదరాబాద్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి బృందం సభ్యులు గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ గారిని రెడ్ క్రాస్ ఆవిర్భావ దినోత్సవ రోజున రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి గత సంవత్సర కాలం హైదరాబాద్ కార్యక్రమాల రిపోర్ట్ ను అందించారు. వై ఆర్ సి విద్యార్థులకు వారు అందించి న సేవలకు సర్టిఫికేట్ గవర్నర్ చేతుల మీదుగా పంపిణి చేశారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ద్వారా బాల పరమేశ్వరి మాధపాటి త్రినేత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ 50 మంది క్షయ వ్యాధి రోగుల ను దత్తత తీసుకోవడంతో గవర్నర్ ఆమెను ప్రశంసించారు. హైదరాబాద్ జిల్లా శాఖా మొత్తం రెడ్ క్రాస్ కు ఆదర్శంగా నిలుస్తుందని భీమ్ రెడ్డి గారిని అభినందించారు. గవర్నర్ ను కలిసిన బృంద హైదరాబాద్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ విజయ కుమారి, యం సి సభ్యులు వినయ్ కిశోర్, రియాజుద్దీన్ మరియు ప్రవీణ్, గాయకుడు వెంకటేశ్వర్లు జ్యోతి, సోమశేఖర్ తదితరులు కలిశారు.

అవకాశం వస్తే శక్తి సత్తా చాటగలిగే సామర్థ్యం ఉన్న వాళ్ళం

–బీసీలంతా ఐక్యమైతే రాజ్యాధికారం బీజేపీదే :ఈటల రాజేందర్

వరంగల్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: "నా ఆత్మగౌరవాన్ని నా సొంత ఆలోచనలను వంచన చేసే ఏ పదవులయినా నాకు గడ్డిపోచతో సమానం" అని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాటి నుంచి నేటి వరకు బీసీలు రాజ్యాధికారానికి నోచుకోలేదన్నారు. చైతన్య వంతమైన గడ్డ మీద ఉన్నప్పటికీ ఐక్యత సాధించలేక పోతున్నామని తెలిపారు. అట్టడు వర్గాల నుంచి రాజ్యాధికారం సాధించిన రాష్ట్రం బీహార్ అని అన్నారు. అవకాశం వస్తే శక్తి సత్తా చాటగలిగే సామర్థ్యం ఉన్న వాళ్ళం బలహీన వర్గాల ప్రజలమన్నారు. నూటికి నూరు శాతం అణగారిన వర్గాలకు చెందిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. అందుకే ఉద్యమ సమయంలో దళితుడు మొదటి ముఖ్యమంత్రి అని కేసీఆర్ ప్రకటించారని.. కానీ అధికారం దగ్గరకు వచ్చిన తరువాత కేసీఆర్ ఎలా వ్యవహరించారు? ఎలా మాట తప్పారో తెలంగాణ సమాజం చూసిందన్నారు. బీసీలంతా ఐక్యమైతే రాజ్యాధికారం బీజేపీదే అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

సమన్వయంతో కూడిన పెట్టుబడి ప్రోత్సాహకం, సమాచార మార్పిడి కోసం సహకారాన్ని పెంపొందించుకోవడానికి మంత్రులు శ్రీ పీయూష్ గోయల్, శ్రీమతి మేరీ ఎన్‌జి అంగీకారం

న్యూఢిల్లీ, మే11:కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్, కెనడా అంతరాష్ట్రీయ వాణిజ్యం, ఎగుమతి ప్రమోషన్, చిన్న వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి మంత్రి మేరీ ఎన్‌జి,మే 8వ తేదీన ఒట్టావాలో జరిగిన ఆరవ భారత్–కెనడా మంత్రుల స్థాయి డైలాగ్ ఆన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎండిటిఐ)కి అధ్యక్షత వహించారు. కెనడా, భారతదేశం మధ్య వాణిజ్య, ఆర్థిక ధృడమైన బంధాన్ని మెరుగుపరిచే చర్యలపై ఇరువురు చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడానికి రెండు దేశాల మంత్రులు అంగీకారానికి వచ్చారు.

జి20 అధ్యక్ష స్థానంలో భారత్ జి20 ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ వర్కింగ్ గ్రూప్‌లో అనుసరిస్తున్న ప్రాధాన్యతలకు మంత్రి మేరీ ఎన్‌జి తన మద్దతుతెలిపారు. 2023 ఆగస్టులో భారత్‌లో జరగనున్న జి–20 వాణిజ్యం, పెట్టుబడుల మంత్రివర్గ సమావేశంలో పాల్గొనేందుకు తాను ఎదురుచూస్తున్నట్లు ఆమె సూచించారు.

2022లో భారత్–కెనడా ద్వైపాక్షిక వస్తు వాణిజ్యం 8.2 బిలియన్ల అమెరికన్ డాలర్ల కు చేరుకుంది, 2021తో పోల్చితే దాదాపు 25% వృద్ధిని నమోదు చేసింది. ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించడంలో సేవల రంగం సహకారాన్ని మంత్రులు నొక్కిచెప్పారు. ద్వైపాక్షిక సేవల వాణిజ్యాన్ని పెంచడంలో గణనీయమైన సామర్థ్యాన్ని గుర్తించారు. ఇది 2022లో 6.6 బిలియన్ల అమెరికన్ డాలర్ల వద్ద ఉంది.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి స్వచ్ఛమైన సాంకేతికతలు, కీలకమైన ఖనిజాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి/హైడ్రోజన్, ఏఐ వంటి రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవాలని మంత్రులు ఉద్ఘాటించారు. ద్వైపాక్షిక ప్రాముఖ్యత కలిగిన వాణిజ్య పరిష్కారాల అంశాలపై రోజూ చర్చించాలని మంత్రులు తమ అధికారులను కోరారు.

ఇప్పటి వరకు జరిగిన ఏడు విడతలుగా భారత్–కెనడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చల్లో సాధించిన పురోగతిని మంత్రులు సమీక్షించారు. ఈపిటిఏ ఇతర వాటితోపాటు, వస్తువులు, సేవలు, పెట్టుబడిపై పరస్పర ఒప్పందాలపై చర్చించినట్టు మంత్రులు పునరుద్ఘాటించారు.

చర్చలలో వెల్లడైన ముఖ్య అంశాలు:

2023 అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) ద్వారా సమీప భవిష్యత్తులో ఇరు పక్షాల మధ్య సమన్వయ పెట్టుబడి ప్రచారం, సమాచార మార్పిడి, పరస్పర మద్దతు వంటి చర్యల ద్వారా మెరుగైన సహకారాన్ని అన్వేషించడానికి అంగీకరించాయి.

కీలకమైన ఖనిజ సరఫరా గొలుసు స్థితిస్థాపకతను ప్రోత్సహించడానికి జి2జి సమన్వయం ప్రాముఖ్యతపై మంత్రులు అంగీకరించారు.

కెనడా–ఇండియా సీఈఓ ఫోరమ్‌ను పునరుద్ధరించడంతో పాటు కొత్త ప్రాధాన్యతలతో పునః ప్రారంభించేందుకు ఇద్దరు మంత్రులు అంగీకరించారు. సీఈఓ ఫోరమ్‌ను పరస్పరం అంగీకరించిన ముందస్తు తేదీలో ప్రకటించవచ్చు.

మంత్రి మేరీ ఎన్‌జి 2023 అక్టోబర్‌లో భారత్ కి వచ్చే టీమ్ కెనడా ట్రేడ్ మిషన్‌కు నాయకత్వం వహిస్తానని ప్రకటించారు. దీని కోసం ఆమె పెద్ద వ్యాపార ప్రతినిధి బృందాన్ని తీసుకురావడానికి అవకాశం ఉన్నందున రెండు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను మరింత మెరుగుపరిచేందుకు ఇది అవకాశం కల్పిస్తుంది.

రెండు దేశాల మధ్య నిపుణులు, విద్యార్థులు, వాణిజ్య వర్గాల రాకపోకలు ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో ఉపయోగపడుతుందని ఇరువురు మంత్రులు గుర్తించారు.

'లోకల్' టు 'గ్లోబల్' చొరవను సాధించాలి: డా. పాండే వృద్ధి పథంలో ఏవైసీఎల్, 431 శాతం పెరిగిన టీ ఎగుమతులు

న్యూఢిల్లీ, మే11:మేటి వృద్ధి పథాన్ని సాధించిన ఆంధ్రా యూలీ కో. లిమిటెడ్ (ఏవైసీఎల్)ను కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే ప్రశంసించారు. గత ఏడాది ఎగుమతులతో పోలిస్తే కంపెనీ టీ ఎగుమతులు 431% పెరిగాయి. ఈ ఘనత సాధించినందుకు కంపెనీని ఆయన ప్రశంసించారు. ఏవైసీఎల్ తేయాకు పరిశ్రమలో నాణ్యత, నూతన ఆవిష్కరణల నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఏవైసీఎల్ వృద్ధి పథం ఈ పరిశ్రమ యొక్క సామర్థ్యానికి నిదర్శనమని డాక్టర్ పాండే తెలిపారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలో ఆవిష్కరణ మరియు అనుకూలత యొక్క ప్రాముఖ్యతను ప్రధానంగా తెలుపుతుందని అన్నారు. ప్రపంచ మార్కెట్‌లో భారత్‌ను ప్రధాన శక్తిగా బలోపేతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఏవైసీఎల్ సాధించిన విజయాలు కూడా సరిపోతాయని ఆయన అన్నారు. 'స్థానికం' నుండి 'ప్రపంచ స్థాయికి' చొరవను మనం సాధించాల్సిన అవసరం ఉందని చెప్పిన ప్రధాన మంత్రి లక్ష్యాన్ని సాధించడంలో ఇది సహాయపడుతుందని వివరించారు. విదేశీ ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ పథకాలు మరియు ప్రోత్సాహకాలను చురుకుగా అందిస్తోందన్నారు. ఏవైసీఎల్ విజయంతో, టీ పరిశ్రమకు దేశీయంగా మరియు అంతర్జాతీయంగా వృద్ధి చెందడానికి మరియు విస్తరించేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్న సంగతి స్పష్టమైందని అన్నారు. భారతదేశంలో టీ పరిశ్రమ ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. విస్తారమైన తేయాకు తోటలు మరియు మారుమూల కొండ ప్రాంతాలతో, పరిశ్రమ అనేక మందికి ఉపాధి అవకాశాలను అందిస్తోందని తెలిపారు. ఏవైసీఎల్ వృద్ధి చెందుతూనే ఉంది, ఇది నిస్సందేహంగా భారతీయ ఆర్థిక వ్యవస్థకు మరింత దోహదపడుతుంది. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మరిన్ని ఉపాధి అవకాశాలను అందిస్తుంది అని అన్నారు. ఏవైసీఎల్ మూన్ డ్రాప్, సిల్వర్ నీడిల్ మరియు ఊలాంగ్ వంటి ప్రత్యేక టీలతో సహా అధిక–నాణ్యత గల ఆర్థోడాక్స్ మరియు సీటీసీ టీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ టీలు యుకే, యుఏఈ మరియు పోలాండ్ వంటి దేశాలకు ఎగుమతి చేయబడ్డాయి, ఇది 2022–23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ యొక్క రికార్డు–బ్రేకింగ్ ఎగుమతులకు దోహదపడింది.

ఏవైసీఎల్ అనేది తేయాకు పరిశ్రమలో భారత ప్రభుత్వం యొక్క ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ. ఏవైసీఎల్ 1863లో స్థాపించబడింది. 1979 నుండి సీపీఎస్ఈ, టీ, ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ వ్యాపారాలలో చురుకైన ఆసక్తులతో కూడిన పారిశ్రామిక సమ్మేళనంగా ముందుకు సాగుతోంది. కంపెనీకి అస్సాం మరియు పశ్చిమ బెంగాల్‌లో 15 టీ తోటలు ఉన్నాయి. ఏవైసీఎల్ బీఎస్ఈలో జాబితా చేయబడింది. మార్చి 31, 2023 నాటికి, ఇది టాప్ 1000 కంపెనీలలో ఒకటిగా నిలిచింది. ఏవైసీఎల్ 14,225 మంది రెగ్యులర్ ఉద్యోగులను కలిగి ఉంది, వీరిలో 48.5% మంది మహిళలు మరియు 91.14% మంది రాఅ/రా/ాఅ వర్గానికి చెందినవారు. కంపెనీ సమాజంలోని అట్టడుగు వర్గాలను ఉద్ధరించే ప్రయత్నంలో ఉన్నారు. ఇవి ఎక్కువగా అస్సాం, డోర్స్, దార్జిలింగ్‌లోని తేయాకు తోటలలో ఉన్నాయి, కంపెనీ కార్యకలాపాలు ఈశాన్య ప్రాంతంలోని మారుమూల ప్రాంత ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి. ఏవైసీఎల్ టీ మార్కెట్‌లోని రిటైల్ విభాగంలోకి కూడా విస్తరించింది. కంపెనీ తన మార్కెట్ వాటాను పెంచుకోవడానికి మరియు ఈ విభాగంలో తన బ్రాండ్‌ను నిర్మించడానికి వివిధ వ్యూహాలలో పెట్టుబడి పెట్టింది. ఏవైసీఎల్ ఇప్పటికే 2023 ఆర్థిక సంవత్సరంలో క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ (సీఎస్డీ) మరియు న్యూఫెడ్ కు ప్యాకెట్ టీని సరఫరా చేయడం ప్రారంభించింది, దాని బ్రాండెడ్ టీల సరఫరా కోసం ఎన్ఏసీఓఎఫ్, కేంద్రీయ భండార్ మరియు హెచ్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలతో చర్చలు జరుపుతోంది. రాజస్థాన్ మరియు పశ్చిమ బెంగాల్‌లో రిటైల్ మార్కెట్ డెవలపర్‌లను నిమగ్నం చేయాలని మరియు 2024లో కనీసం 50 కియోస్క్‌లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. ఈ కార్యక్రమాలతో, రాబోయే సంవత్సరాల్లో రిటైల్ టర్నోవర్‌లో పలు రెట్లు పెంచాలని ఏవైసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఏవైసీఎల్ తన మొదటి టీ రిసార్ట్‌ను దార్జిలింగ్‌లోని ఎంఐఎం టీ ఎస్టేట్‌లో స్థాపించడంతో టీ టూరిజంలోకి కూడా ప్రవేశించింది. ఈ రిసార్ట్‌ను గత సంవత్సరం గౌరవనీయమైన భారీ పరిశ్రమల మంత్రి ప్రారంభించారు. దీనికి సందర్శకుల నుండి విశేష స్పందన లభించింది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా రిసార్ట్‌ను మరింత విస్తరించాలని కంపెనీ యోచిస్తోంది.

సేవ ద్వారానే సమాజంలో గుర్తింపు..

–బిజెపి సీనియర్ నాయకులు గానుకపాటి సూర్యనారాయణ శర్మ

హైదరాబాద్ మే 10–(ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సేవ ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని బిజెపి సీనియర్ నాయకులు గానుకపాటి సూర్యనారాయణ శర్మ అన్నారు. సామాజిక కార్యకర్త వెంకట్ కృష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వద్ద రోగులు రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యనారాయణ శర్మ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమాజం నుండి అన్ని రకాలుగా లబ్ధి పొంది అభివృద్ధి చెందుతున్నప్పుడు తిరిగి ఆ సమాజానికి ఎంతో కొంత సేవ రూపంలో చేయాలని కోరారు. సేవా కార్యక్రమాల ద్వారా ఇతరులకు మంచి చేసినప్పుడే తృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పెళ్లి పుట్టిన రోజులను పురస్కరించుకుని డబ్బును వృధా చేసుకోకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయి కృష్ణ యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, అనిల్ సింగ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సలహాదారుల నియామకంతో రాష్ట్రంలో ఒరిగిందేమీ లేదు

–సలదారుల నియామకం రాజకీయ నియామకాలే..

– బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్ మే 11(ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రజాధనం దుర్వినియోగం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల నియామకం జరుగుతుందని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... సలహాదారుల నియామకంతో రాష్ట్రంలో ఒరిగిందేమీ లేదన్నారు. తప్పుడు సలహాలు ఇస్తూ ప్రభుత్వ ఖజానాను దోచేందుకు సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. వాటిని బయటపడకుండా ఉంచేందుకు ఉన్నతాధికారులు పదవీ విరమణ పొందినా తిరిగి నియమిస్తున్నారని అన్నారు. సలదారుల నియామకం రాజకీయ నియామకాలే అని వ్యాఖ్యలు చేశారు. దేశంలో శాఖలను ఏర్పాటు చేసేందుకే వీరిని ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్‌లతో ఒరిగిందేమీ లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వీరందరినీ తొలగిస్తామని తెలిపారు. కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. తొమ్మిదేళ్ల పాలనలో మున్సిపల్‌శాఖ పరిధిలో మ్యాన్‌హోల్‌లో చావులు, కూలుతున్న, కాలుతున్న భవనాలే దర్శనం ఇస్తున్నాయన్నారు. మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజ్‌తో విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మార్చారన్నారు. పేపర్ లీకేజ్‌లో మూడు ప్రధాన డిమాండ్‌లతో రేపు సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

లెర్నింగ్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను ప్రారంభించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మే11:ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన లెర్నింగ్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం (ఎల్ఎంఐఎస్ – విద్య నిర్వహణ సమాచార వ్యవస్థ) అయిన సక్షమ్ (ఎస్ఎకెఎస్హెచ్ఎఎం – నిలకడైన ఆరోగ్య నిర్వహణ కోసం అధునాతన విజ్ఞానానికి ప్రేరణ) ను కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ ప్రారంభించారు. ఈ డిజిటల్ విద్యా వేదికను న్యూఢిల్లీలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ జాతీయ సంస్థ (ఎన్ఐహెచ్ఎఫ్‌డబ్ల్యూ) అభివృద్ధి చేసింది.

దేశంలోని ఆరోగ్య/ వైద్య నిపుణులందరికీ వైద్య విద్యను, శిక్షణను అందించేందుకు అంకితం చేసిన ఐక్యవేదిక సక్షమ్. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి తృతీయ సంరక్షణ , నగరాలలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల వరకు ఈ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ (విద్య వేదిక) ఆరోగ్య/ వైద్య నిపుణుల సమ్మిళిత సామర్థ్య నిర్మాణానికి హామీ ఇస్తుంది.

ప్రస్తుతం సక్షమ్ ః ఆన్‌లైన్ పద్ధతి ద్వారా 200 ప్రజారోగ్య, 100 క్లినికల్ కోర్సులను ఎల్ఎంఐఎస్ నిర్వహిస్తోంది. ఈ కోర్సులను చేయాలనుకున్న ఆరోగ్య/ వైద్య నిపుణులు పోర్టల్ యుఆర్ఎల్ః https://lmis.nihfw.ac.in/ అన్న లింక్‌ను క్లిక్ చేయడం ద్వారా నమోదు చేసుకొని, అవసరమైన శిక్షణను పూర్తి చేసుకొని, అవసరమైన అంచనా ప్రమాణాలలో అర్హత పొందిన తర్వాత సర్టిఫికేషన్‌ను పొందవచ్చు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక కార్యదర్శి (ఆరోగ్యం) శ్రీ ఎన్. గోపాలకృష్ణన్, సంయుక్త కార్యదర్శి (ఆరోగ్యం) డాక్టర్ మానశ్వి కుమార్, ఎన్ఐహెచ్ఎఫ్‌డబ్ల్యూ డైరెక్టర్ డాక్టర్ ధీరజ్ షా, ఎన్ఐహెచ్ఎఫ్‌డబ్ల్యూ డిప్యూటీ డైరెక్టర్ నిధి కేసర్‌వాని, ఎన్ఐహెచ్ఎఫ్‌డబ్ల్యూ డీన్ డాక్టర్ వికె తివారీ, డాక్టర్ సంజయ్ గుప్తా, డాక్టర్ పుష్పాంజలి స్వైన్, డాక్టర్ డీకె యాదవ్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఎన్ఐహెచ్ఎఫ్‌డబ్ల్యుకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సినిమాను ఆపగలరేమో గాని సత్యాన్ని ఆపలేరు

–'ది కేరళ స్టోరీ' బ్యాన్‌పై సంచలన వ్యాఖ్యలు
–సోషల్ మీడియాలో రాములమ్మ పోస్ట్

హైదరాబాద్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రభుత్వాలనే ఎన్నుకునే ప్రజలకి.. ఏ సినిమా చూడాలో.. ఏ సినిమా చూడకూడదో.. అనే విజ్ఞత లేదని అనుకుంటున్నారా? అని ప్రశ్నిస్తూ.. సోషల్ మీడియాలో రాములమ్మ ఓ పోస్ట్ చేశారు. అందులో..సెన్సార్‌షిప్ పూర్తి చేసుకున్న 'ది కేరళ స్టోరీ' సినిమాకు వ్యతిరేకంగా వచ్చిన పిటిషన్లని కోర్టులు సైతం పక్కన పెట్టినప్పుడు.. ఆ సినిమాని ప్రజలకి దూరం చేసే హక్కు ఎవరికుంది? అని ప్రశ్నించారు నటి, బీజేపీ నేత విజయశాంతి శాంతి భద్రతల పేరు చెప్పి..

పారిశుద్ధ్య ప్రగతిలో మరో మైలురాయిని సాధించిన భారతదేశం- స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ ఫేజ్ ఎ కింద ఓడిఎఫ్ ప్లస్‌గా మారిన 50 శాతం గ్రామాలు

న్యూఢిల్లీ, మే11:స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ (ఎస్‌బిఎ-జి) కింద దేశం మరో ప్రధాన మైలురాయిని సాధించింది. దేశంలోని మొత్తం గ్రామాలలో సగం అంటే 50 శాతం గ్రామాలు మిషన్ ఎ కింద ఓడిఎఫ్ ప్లస్ హోదాను సాధించాయి.ఓడిఎఫ్ ప్లస్ గ్రామం అంటే ఘన లేదా ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థలను అమలు చేయడంతో పాటు బహిరంగ మలవిసర్జన రహిత (ఓడిఎఫ్) హోదాను పొందడం. ఇప్పటి వరకు 2.96 లక్షలకు పైగా గ్రామాలు తమను తాము ఓడిఎఫ్ ప్లస్‌గా ప్రకటించుకున్నాయి. ఇది 2024-25 నాటికి ఎస్‌బిఎం-జి దశ ఎ లక్ష్యాలను సాధించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు.

ఓడిఎఫ్ ప్లస్ గ్రామాల శాతం పరంగా అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న పెద్ద రాష్ట్రాలు తెలంగాణ (100%), కర్ణాటక (99.5%), తమిళనాడు (97.8%) ఉత్తరప్రదేశ్ (95.2%) మరియు చిన్న రాష్ట్రాల్లో గోవా (95.3%) సిక్కిం (69.2%) అగ్రగామిగా ఉన్నాయి. కేంద్రపాలిత ప్రాంతాల్లో అండమాన్ డ నికోబార్ దీవులు, దాద్రా నగర్ హవేల్లి డ డామన్ డయ్యూ మరియు లక్షద్వీప్‌లు 100% ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలను కలిగి ఉన్నాయి. ఈ రాష్ట్రాలు డయాటీలు ఓడిఎఫ్ ప్లస్ స్థితిని సాధించడంలో విశేషమైన పురోగతిని కనబరిచాయి మరియు ఈ మైలురాయిని చేరుకోవడంలో వారి ప్రయత్నాలు కీలకంగా ఉన్నాయి.

ఈ 2,96,928 ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలలో 2,08,613 గ్రామాలు ఓడిఎఫ్ ప్లస్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లేదా లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం ఏర్పాట్లను కలిగి ఉన్నాయి. 32,030 గ్రామాలు ఓడిఎఫ్ ప్లస్ రైజింగ్ గ్రామాలు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రెండింటికి సంబంధించిన ఏర్పాట్లు ఉన్నాయి మరియు 56,285 గ్రామాలు ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలు.ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామం దాని ఓడిఎఫ్ స్థితిని కొనసాగిస్తోంది మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రెండింటికీ ఏర్పాట్లను కలిగి ఉంది; దృశ్య పరిశుభ్రతను గమనిస్తుంది. అంటే కనిష్ట చెత్త, తక్కువస్థాయిలో నిలిచే మురుగునీరు, బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను డంప్ చేయకపోవడం; మరియు ఓడిఎఫ్ ప్లస్ సమాచారం, విద్య డ కమ్యూనికేషన్ (ఐఈసి) సందేశాలను ప్రదర్శిస్తుంది. ఇప్పటివరకు 1,65,048 గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు ఉండగా 2,39,063 గ్రామాల్లో లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు, 4,57,060 గ్రామాల్లో తక్కువస్థాయిలో నీరు నిలిచి ఉండగా, 4,67,384 గ్రామాల్లో అత్యల్ప చెత్త ఉంది.

2014-15 మరియు 2021-22 మధ్య కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పథకానికి మొత్తం రూ.83,938 కోట్లు కేటాయించింది. 2023-24 సంవత్సరానికి రూ. 52,137 కోట్లు కేటాయించింది. ఎస్‌బిఎం(జి) నిధులతో పాటు పారిశుధ్యం కోసం 15వ ప్రణాళిక సంఘం నిధులను స్పష్టంగా కేటాయించారు. ఈ నిధులు పారిశుద్ధ్య ఆస్తులను నిర్మించడానికి, ప్రవర్తన మార్పును ప్రోత్సహించడానికి మరియు ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థలను అమలు చేయడానికి ఉపయోగించబడ్డాయి.

ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్‌కు 9 సంవత్సరాలు పూర్తయ్యాయి. 50% ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలను సాధించడం భారతదేశానికి ఒక ముఖ్యమైన మైలురాయి. ఎందుకంటే ఇది కేవలం మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగాన్ని దాటి పూర్తి మరియు సంపూర్ణ పరిశుభ్రత వైపు అంటే ఓడిఎఫ్ నుండి ఓడిఎఫ్ ప్లస్ వరకు ముందుకు సాగుతోంది. ఎస్‌బిఎం(జి) రెండో దశ ప్రధాన అంశాలు బహిరంగ మలవిసర్జన రహిత స్థితిని కొనసాగించడం (ఓడిఎఫ్-ఎస్), ఘన (బయో-డిగ్రేడబుల్) వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (పిడబ్ల్యూఎం), ద్రవ వ్యర్థాల నిర్వహణ (ఎల్‌డబ్ల్యూఎం), మల బురద మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఎస్‌ఎం), గోబర్ధన్, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్/బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్ (ఐఈసి/బిసిసి) మరియు కెపాసిటీ బిల్డింగ్ మొదలైనవి.ఎస్‌బిఎం-జి కార్యక్రమం దేశవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించింది. గత కొన్ని సంవత్సరాలలో అనేక నివేదికలు ఎస్‌బిఎం-జి కార్యక్రమ క్షేత్రస్థాయి ప్రభావాన్ని చూపించాయి.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పరంగా 831 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు మరియు 1,19,449 వ్యర్థాల సేకరణ డ వేరుచేసే షెడ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. రోడ్డు రవాణా డ రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్లాస్టిక్‌ను శుభ్రపరచడం, ముక్కలు చేయడం, బెయిల్ చేయడం మరియు రవాణా చేయడం మరియు సిమెంట్ కర్మాగారాల్లో ఇంధనం వలె ఉపయోగించడం జరుగుతుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యుపి) నిషేధానికి 1 లక్షకు పైగా గ్రామ పంచాయతీలు తీర్మానం చేశాయి.

గృహ స్థాయిలో బయో-డిగ్రేడబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం కమ్యూనిటీ స్థాయిలో కంపోస్ట్ చేయడానికి ప్రజలు తమ పొడి మరియు తడి (సేంద్రీయ) వ్యర్థాలను మూలం వద్ద వేరు చేయడానికి ప్రోత్సహం అందించబడుతోంది. ఇప్పటి వరకు 3,47,094 కమ్యూనిటీ కంపోస్ట్ పిట్‌లను నిర్మించారు. గాల్వనైజింగ్ ఆర్గానిక్ బయో-ఆగ్రో రిసోర్సెస్-ధన్‌కి ఉద్దేశించిన గోబర్ధన్, బయోడిగ్రేడబుల్ వ్యర్థాల పునరుద్ధరణ, వ్యర్థాలను వనరులుగా మార్చడం మరియు స్వచ్ఛమైన డ పచ్చని గ్రామాన్ని సృష్టించడం కోసం ఒక చొరవ. ఇది 'వేస్ట్ టు వెల్త్' కార్యక్రమం. దీనిలో గ్రామాల్లో ఉత్పత్తయ్యే వ్యర్థాలను బయో-గ్యాస్/సిబిజి అలాగే బయో-న్లర్రి/బయో-ఎరువును ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తారు మరియు ఇది భారతప్రభుత్వం యొక్క వృత్తాకార ఆర్థిక వ్యవస్థ మరియు మిషన్ లైఫ్ కార్యక్రమాలకు అనుగుణంగా ఉంటుంది. 206 జిల్లాల్లో 683 ఫంక్షనల్ బయో-గ్యాస్/సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేయబడ్డాయి. పర్యావరణ అనుకూలమైన ఇంధన వనరు, నేల నాణ్యతను మెరుగుపరచడానికి మరియు రసాయనిక ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి పోషకాలు అధికంగా ఉండే స్లర్రీ, శుభ్రమైన పరిసరాలు మరియు వెక్టార్ ద్వారా సంక్రమించే వ్యాధులను నిర్మూలించడం,పారిశుద్ధ్యం మరియు ఆరోగ్య పరిస్థితుల వల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక వ్యయాలను ఆదా చేయడం, గ్రీన్ హౌస్ తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వాయువుల (జిహెచ్‌జి) ఉద్గారాలు, ముడి చమురు దిగుమతి తగ్గింపు (ఫారెక్స్ సేవింగ్), స్థానిక కమ్యూనిటీకి ఉపాధి అవకాశాలు, వ్యవస్థాపకతను పెంపొందించడం మరియు గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను పెంపొందించడం, సేంద్రీయ వ్యర్థాల నుండి రైతులు/స్థానిక గ్రామ సమాజం ఆదాయాన్ని పెంచడం మరియు వ్యవసాయ అవశేషాలపై జాగ్రత్తలు తీసుకోవడం వంటివి ఉన్నాయి.

రోజువారీ ఇంటి పనుల ద్వారా ఉత్పన్నమయ్యే మురుగునీటితో పాటు ఇంటిని శుభ్రపరచడం, వంట చేయడం, స్నానం చేయడం మొదలైన కార్యక్రమాల ద్వారా ఉత్పత్తయ్యే నీటిని డ్రైనేజీ వ్యవస్థలు లేని గ్రామాల్లో సోక్ పిట్స్/లీచ్ పిట్‌లు లేదా ఇంటి మరియు సమాజ స్థాయిలో మ్యాజిక్ పిట్‌లు సమర్థవంతంగా శుద్ధి చేయగలవు. ఒక ప్రత్యేక కార్యక్రమం సుజ్లామ్ ద్వారా ఇది చేపట్టబడింది. గ్రే వాటర్ నిర్వహించడానికి సుమారు 2.2 మిలియన్ (22 లక్షలు) సోక్ పిట్‌లు (కమ్యూనిటీ డ ఇంటి పిట్‌లు) తయారు చేయబడ్డాయి. ఇప్పుడు సంపూర్ణ మరియు కన్వర్జెంట్ గ్రేవాటర్ మేనేజ్‌మెంట్ కోసం సుజలామ్ 3.0 ప్రారంభించబడింది.

మరుగుదొడ్ల నుండి ఉత్పన్నమయ్యే మురుగునీరు అయిన ఫేకల్ స్లడ్జ్ కోసం ఎస్‌బిఎం(జి) మల బురద యొక్క సమర్థవంతమైన నిర్వహణను నిర్ధారిస్తుంది. ఆన్-సైట్ శానిటేషన్ సిస్టమ్స్ యొక్క యాంత్రిక నిర్మూలనను బలోపేతం చేయడానికి మరియు మల బురదను సురక్షితంగా పారవేయడానికి ట్రీట్‌మెంట్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి జిల్లాలకు మద్దతు ఇస్తుంది.ఎఫ్‌ఎస్‌ఎం గృహ స్థాయిలో టాయిలెట్లను జంట పిట్ మరుగుదొడ్లు (లేదా ఇలాంటి వ్యవస్థలు)గా మార్చడం ద్వారా నిర్వహించబడుతుంది మరియు గ్రామాల కోసం పట్టణ ప్రాంతాలలో ఉన్న మురుగునీటి శుద్ధి కర్మాగారాలు (ఎస్‌టిపిలు)/ఫేకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్‌ఎస్‌టిపిలు) వద్ద గ్రామ స్థాయిలో నిర్వహించబడుతుంది. పట్టణ ప్రాంతాలకు సామీపంలో ఇప్పటికే ఉన్న ట్రీట్‌మెంట్ సిస్టమ్‌లకు అనుసంధానం చేయలేని గ్రామాలకు ఎఫ్‌ఎస్‌టిపిలు మరియు ఎఫ్‌ఎస్‌టిపి సాధ్యపడని గ్రామాలు లేదా పెద్ద వివిక్త గ్రామం కోసం డీప్ రో ఎంట్రెంచ్‌మెంట్ ఉపయోగపడతాయి. ప్రస్తుతం 591 ఎఫ్‌ఎస్‌టిపిలు పనిచేస్తున్నాయి.

పారిశుధ్యం మరియు పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు సమిష్టిగా కృషి చేసినప్పుడు ఏం జరుగుతుందో చెప్పేందుకు ఎస్‌బిఎం(జి) ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ. ఈ అపూర్వ విజయంపై అన్ని గ్రామాలు, గ్రామ పంచాయతీలు, జిల్లాలు, రాష్ట్రాలు/యుటిలు అందించిన సహకారాన్ని జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన డ్రింకింగ్ వాటర్ డ శానిటేషన్ విభాగం అభినందించింది మరియు ప్రశంసించింది.

నిజామాబాద్ జిల్లా బిసి సంఘం మహిళా అధ్యక్షురాలిగా వీణా గౌడ్

హైదరాబాద్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్); జాతీయ బిసి సంక్షేమ నిజామాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పట్టే పురం వీణా గౌడ్ నియమితులైనారు. ఈ మేరకు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు

. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ,సామాజికంగా ఎదిగినపుడే దేశం అభివృద్ధి పథం లో పయనిస్తున్నారు. మహిళలు మహిళల హక్కులకోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వీణా గౌడ్ మాట్లాడుతూ జిల్లా లో బిసి మహిళలను ఏకం చేసి రాజ్యాధికారం కోసం తనవంతు పోరాటం చేస్తానన్నారు. తనపై గల నమ్మకం తో తనకు నిజామాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమించిన ఆర్. కృష్ణయ్యకు,అందులు సహకరించిన జాతీయ బిసి సంక్షేమ జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గంట జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్‌కే మెజారిటీ స్థానాలు.. ఎగ్జిట్ పోల్స్ సర్వేల్లో వెల్లడి

బెంగళూరు మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ స్థానాలు దక్కే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్, టీవీ 9 భారత్ వర్స్, జీ న్యూస్ మాట్రిజ్ ఏజెన్సీ ఎగ్జిట్ పోల్స్ సర్వేల్లో వెల్లడైంది.

మొత్తం 224 స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీకి 107 నుంచి 119 స్థానాలు దక్కే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తెలిపింది. అధికార బీజేపీకి కేవలం 78 నుంచి 90 సీట్లు మాత్రమే వస్తాయని స్పష్టం చేసింది. ఇక జేడీఎస్‌కు 23 నుంచి 29 స్థానాలు దక్కవచ్చునని పేర్కొంది. ఇతరులు 1 నుంచి 3 స్థానాలు గెలుచుకునే ఛాన్స్ ఉందని ప్రకటించింది.

టీవీ9 భారత్ వర్స్

ఇక టీవీ9 భారత్ వర్స్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలో కూడా కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ స్థానాలు వస్తాయని తేలింది. కాంగ్రెస్ పార్టీకి 99 నుంచి 109 స్థానాలు వచ్చే అవకాశం ఉందని టీవీ9 భారత్ వర్స్ పేర్కొంది. అధికార బీజేపీ 88 నుంచి 98 స్థానాలకు పరిమతమవుతుందని తెలిపింది. జేడీఎస్‌కు 21 నుంచి 26 స్థానాలు, ఇతరులకు 0 నుంచి 4 స్థానాలు దక్కనున్నట్లు వెల్లడించింది.

జీన్యూస్ మాట్రిజ్ ఏజెన్సీ

అదేవిధంగా జీన్యూస్ మాట్రిజ్ ఏజెన్సీ సర్వేలో కూడా కాంగ్రెస్‌కే మెజారిటీ వస్తుందని తేలింది. ఆ పార్టీ 103 నుంచి 118 స్థానాల్లో విజయం సాధిస్తుందని జీన్యూస్ మాట్రిజ్ ప్రకటించింది. బీజేపీకి 79 నుంచి 94 సీట్లు, జేడీఎస్‌కు 25-33 సీట్లు, ఇతరులకు 2 నుంచి 5 స్థానాలు దక్కనున్నట్లు తెలిపింది.

రిపబ్లిక్ టీవీ-పీమార్క్

రిపబ్లిక్ టీవీ-పీమార్క్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలో కూడా కాంగ్రెస్ మెజారిటీ వస్తుందని వెల్లడైంది. కాంగ్రెస్ పార్టీకి 94 నుంచి 108 సీట్లు వచ్చే ఛాన్స్ ఉండగా.. బీజేపీకి 85 నుంచి 100 సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. జేడీఎస్‌కు 24 నుంచి 32 స్థానాలు దక్కవచ్చని అంచనా వేసింది. ఇతరులు 2 నుంచి 6 స్థానాలు గెలుస్తారని తెలిపింది.

జీ మార్క్ సర్వే

ఇక జీ మార్క్ సర్వేలో కాంగ్రెస్‌దే మెజారిటీ అని తేలింది. కాంగ్రెస్ పార్టీ 103 నుంచి 118 స్థానాల్లో, బీజేపీ 79 నుంచి 94 స్థానాల్లో, జేడీఎస్ 25 నుంచి 33 సీట్లలో విజయం సాధిస్తుందని జీ మార్క్ అంచనా వేసింది.

కేవలం సువర్ణ న్యూస్-జన్ కీ బాత్, న్యూస్ నేషన్ ? సీజీఎస్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు మాత్రమే బీజేపికి మెజారిటీ స్థానాలు వస్తాయని వెల్లడించాయి.

సువర్ణ న్యూస్-జన్ కీ బాత్

సువర్ణ న్యూస్-జన్ కీ బాత్ అంచనాల ప్రకారం అధికార బీజేపీ 94 నుంచి 117 స్థానాలు గెలువనుంది. కాంగ్రెస్ పార్టీ 91 నుంచి 106, జేడీఎస్ 14 నుంచి 24, ఇతరులు 0 నుంచి 2 స్థానాల్లో విజయం సాధించనున్నారు.

న్యూస్ నేషన్ - సీజీఎస్

న్యూస్ నేషన్ - సీజీఎస్ ప్రకారం.. బీజేపీ 114 స్థానాలతో మ్యాజిక్ ఫిగర్‌ను దాటి తిరిగి అధికారం నిలబెట్టుకోనుంది. కాంగ్రెస్ 86 స్థానాల్లో, జేడీఎస్ 21 స్థానాల్లో, ఇతరులు 3 స్థానాల్లో గెలువనున్నారు

బంగాళాఖాతంలో ముంచుకొస్తున్న తుఫాన్

చెన్నై మే 11(ఎక్స్ ప్రెస్ న్యూస్);బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మరో తుఫాన్ ముంచుకురాబోతోంది. ఈ అల్పపీడనం బుధవారం తుఫాన్ గా మారే అవకాశం ఉన్నట్లు చెన్నై వాతావరణ పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దక్షిణ అండమాన్‌ను ఆనుకుని బంగాళాఖాతం పశ్చిమ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమేణ బలపడి తుపాన్‌గా మారనుందని తెలిపింది. దీంతో 90 కి.మీ. వేగంతో కన్యాకుమారి, బంగాళాఖాతం ఆగ్నేయ మధ్య ప్రాంతాల్లో గాలులు వీస్తాయన్నారు. 12వ తేదీ వరకు సముద్రంలో జాలర్లు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా కోయంబత్తూరు, ఈరోడ్, తిరుపూర్ తదితర జిల్లాల్లోని పలు చోట్ల మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. బుధవారం సయితం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధనా కేంద్రం వెల్లడించింది. మరోవైపు ఈ నెల 19వ తేదీ నాటికి మరింత బలపడి తీవ్ర తుపాన్‌గా మారనుంది. దీనికి 'మోచా' అని పేరు పెట్టారు. అది క్రమంగా ఉత్తర వాయువ్యంగా కదిలి.. ఆ తర్వాత దిశ మార్చుకుంటుంది. అయితే ఈ తుపాన్ ప్రభావం తెలుగు రాష్ట్రాలపై ఉండదని వాతావరణ శాఖ వెల్లడించింది. ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలపై మాత్రం ప్రభావం చూపుతుంది. ఇక తుఫాన్ తర్వాత వానలు తగ్గుముఖం పట్టి మళ్లీ ఎండలు దంచికొట్టనునాన్నయని వాతావరణశాఖ వెల్లడించింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తుఫాన్ పైకి వెళ్లగా పశ్చిమ గాలులు తెలుగు రాష్ట్రాలపైకి వీయడంవల్ల ఎండ వేడి మరింత తీవ్రమవుతుంది. ఈ నెల 13 నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. మే నెల మొత్తం ఇలాంటి పరిస్థితే ఉండవచ్చునని పేర్కొంది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వృద్ధులు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

జూనియర్ పంచాయతి కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలి

-జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్స్

హైదరాబాద్ మే11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతి కార్యదర్శులను చర్చలకు పిలిపించి డిమాండ్లను పరిష్కరించి, సమ్మె విరమింపజేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్స్ చేసింది.బుదవారం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రదాన కార్యదర్శి ఏ. శ్రీకాంత్,ఉపాధ్యక్షులు సురేష్ లతో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ న్యాయమైనవి. వీరిని ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాలలో రెగ్యులరైజ్ చేస్తామని నోటిఫికేషన్లో స్పష్టంగా పేర్కొన్నారు కానీ తర్వాత ఉ.రా-26 ద్వారా మరో సంవత్సరం పొడిగించడం జరిగింది. కానీ జీవో 26 ప్రకారం నాలుగు సంవత్సరాల గడిచిన కూడా రెగ్యులర్ చేయకపోవడంతో అనివార్య పరిస్థితులలో సమ్మెకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం తగురీతిలో స్పందించకపోవడం న్యాయం కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాల ద్వారానే గొప్ప జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందడం జరిగిందని ఉద్యమాలు చేసి తెలంగాణను తెచ్చారు, మేము తమ బిడ్డ లాంటి వారిమని ఉద్యమాలను గౌరవించి తమ సమస్యలను సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతిష్టకు పోకుండా తమ బిడ్డ లాంటి చిరు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఒత్తిడి తట్టుకోలేక కొంత మంది విది నిర్వహణ లో ప్రమాదలకు గురై సుమారు 56 మంది మరణిస్తే ఆ కుటుంబాలకు ఉద్యోగ భద్రత ఆర్థిక భద్రత లేకుండా పోయిందని అన్నారు. వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేస్తూ గ్రేడ్- 4 ఉద్యోగులుగా గుర్తించి నాలుగు సంవత్సరాల సర్వీస్ ను కలుపుతూ ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేయాలి. అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా వెంటనే ప్రమోట్ చేసి వీరిని కూడా రెగ్యులర్ చేయాలి. 3) మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు 20 లక్షల నష్ట పరిహారం చెల్లిస్తూ కారుణ్య నియామక ప్రక్రియ చేపట్టి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశం లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షులు సందీప్, కోశాధికారి, శశిధర్,మహిళా కాన్వినర్స్ స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ దేశంలోనే బెస్ట్ పోలీస్ : హోంశాఖ మంత్రి

హైదరాబద్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ పోలీస్ దేశంలోనే బెస్ట్ అని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ 281 మంది పోలీసు అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సేవా పతకాలను రవీంద్ర భారతిలో ప్రదానం చేశారు. కార్యక్రమంలో హోంమంత్రితో పాటు డీజీపీ అంజనీకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ.. శాంతిభద్రత పరిస్థితి మెరుగ్గా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు సక్రమంగా జరిగి రాష్ట్రం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధునీకరణ, పెద్ద ఎత్తున నియామకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఇటీవల ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ తరహా భవనం మరెక్కడా లేదని పేర్కొన్నారు.కొత్త పోలీస్ జోన్ల ఏర్పాటు, డివిజన్లు, స్టేషన్లు కొత్తగా ఏర్పాటుతోపాటు నార్కోటిక్స్ కంట్రోల్ విభాగం, ఐ4సీలను సైతం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో కూడిన కమాండ్ కంట్రోల్ టవర్‌ను సైతం ప్రారంభించుకున్నామన్నారు. రాష్ట్రంలో మెరుగైన శాంతియుత పరిస్థితులు ఉన్నందునే, అనేక బహుళ జాతి సంస్థలు తమ కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయన్నారు. ఫ్రెండ్లి పోలీసింగ్, మహిళా భద్రతా విభాగం, షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, సీసీటీవీల ఏర్పాటు, మట్కా-గ్యాంబ్లిగ్ కేంద్రాల మూసివేత, మాదక ద్రవ్యాల నివారణ తదితర చర్యలతో తెలంగాణ పోలీస్ దేశంలోనే అత్యున్నత పోలీస్ శాఖగా నిలిచిందని హోంమంత్రి తెలిపారు.

పవర్ గ్రిడ్ ఆరా సబ్-స్టేషన్ సామర్థ్యాన్ని పెంచే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన కేంద్ర విద్యుత్, ఎన్ఆర్ఈ మంత్రి శ్రీ ఆర్.కే. సింగ్

న్యూఢిల్లీ, మే11:గౌరవ కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కే. సింగ్ 220/132 కేవీ పవర్ గ్రిడ్ ఆరా సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. బీహార్ ఇంధన శాఖ మంత్రి శ్రీ బిజేంద్ర ప్రసాద్ యాదవ్, ఆరా ఎమ్మెల్యే శ్రీ అమరేంద్ర ప్రతాప్ సింగ్, బర్హరా ఎమ్మెల్యే శ్రీ రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, సందేశ్ ఎమ్మెల్యే శ్రీమతి కిరణ్ దేవి, ఎమ్మెల్సీ శ్రీ అవధేష్ నారాయణ్ సింగ్, ఆరా మేయర్ శ్రీమతి ఇందు దేవి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆరా డిప్యూటీ మేయర్ శ్రీమతి పూనమ్ దేవి, పవర్‌గ్రిడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. శ్రీకాంత్, సీనియర్ ప్రభుత్వ అధికారులు కూడా పాల్గొన్నారు. పవర్‌గ్రిడ్ ఆరా సబ్‌స్టేషన్‌ని పెంచడం వల్ల సబ్‌స్టేషన్ మొత్తం పరివర్తన సామర్థ్యాన్ని 560 ఎంవిఎకు పెంచుతుంది. ఈ సందర్భంగా శ్రీ ఆర్.కె.సింగ్ మాట్లాడుతూ, ఈ చొరవ ఆరాలో అభివృద్ధి వేగాన్ని పెంచుతుందని, బలమైన విద్యుత్ మౌలిక సదుపాయాల ద్వారా ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఊతం ఇస్తుందని అన్నారు. "ఈ ప్రాజెక్టు వల్ల అరాలో రాబోయే 10 సంవత్సరాలకు విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి దోహదపడుతుంది. నిరంతరాయ విద్యుత్ సరఫరా ప్రాంతం పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధికి దారి తీస్తుంది. భోజ్‌పూర్, బక్సర్, రోహతాస్ జిల్లాల్లో విద్యుత్ లభ్యతను మెరుగుపరుస్తుంది. ఇది జాతీయ గ్రిడ్‌తో అరా కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తుంది" అని శ్రీ సింగ్ తెలిపారు.

భోజ్‌పూర్‌లో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్నాన ఘాట్, పిసిసి రోడ్డు, కమ్యూనిటీ హాల్, కల్వర్టు, సరిహద్దు గోడ, రిటైనింగ్ వాల్ వంటి గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ పనులు పవర్‌గ్రిడ్ ద్వారా చేపట్టారు. పాఠశాలల్లో బెంచ్ డెస్క్ ఏర్పాటు, హైమాస్ట్ లైట్, మరుగుదొడ్ల నిర్మాణం తదితరాలు కూడా సీఎస్ఆర్ కింద ఏర్పాటయ్యాయి. పవర్ ట్రాన్స్‌మిషన్ వ్యాపారంతో పాటు భారత ప్రభుత్వానికి చెందిన ఒక మహారత్న పి ఎస్ యూ పవర్ గ్రిడ్ - ట్రాన్స్‌మిటింగ్ పవర్, ట్రాన్స్‌ఫార్మింగ్ లైఫ్ అనే నినాదంతో బహుళ సామాజిక అభివృద్ధి కార్య

'హరిత సాగర్' మార్గదర్శకాలు 2023ను అమలును ప్రారంభించిన కేంద్ర మంత్రి సోనోవాల్

న్యూఢిల్లీ, మే11: కర్బన ఉద్గారాలను పూర్తిగా నిర్మూలించాలనే (జీరో కార్బన్ ఎమిషన్) లక్ష్యాన్ని సాధించాలనే కలను నిజం చేసుకోవడానికి హరిత రేవుల కోసం కేంద్ర ఓడరేవులు, నోకానిర్మాణం, జలమార్గాల మంత్రిత్వ శాఖ 'హరిత సాగర్' మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాల అమలును కేంద్ర ఓడరేవులు, నోకానిర్మాణం, జలమార్గాలు మరియు ఆయుష్ శాఖ మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ న్యూఢిల్లీలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఓడరేవులు, నోకానిర్మాణం, జలమార్గాలు మరియు పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపాద్ వై. నాయక్ మరియు మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

'ప్రకృతితో కలిసి పనిచేయడం' అనే భావనకు అనుగుణంగా పోర్టుల అభివృద్ధి, వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణ కోసం పర్యావరణ వ్యవస్థలో గతిశీలత సాధించాలనే యోచనతోపాటు నౌకాశ్రయ పర్యావరణ వ్యవస్థలోని జీవసంబంధ అంగాల ప్రభావాన్ని న్యూనత పరిచేందుకు 'హరిత సాగర్ మార్గదర్శకాలు - 2023' రూపొందించారు.

పోర్టు కార్యకలాపాల నిర్వహణలో పరిశుభ్రమైన / హరిత ఇంధనాల వినియోగం, నిల్వ సామర్థ్యం పెంపును, సరుకుల రవాణాను అభివృద్ధి చేయడం, హరిత హైడ్రోజెన్, హరిత అమోనియా, హరిత మిథేనాల్ హరిత ఇంధనాలు నింపే సామర్థ్యం పెంచడం వంటి వాటి పై మార్గదర్శకాలు దృష్టిని కేంద్రీకరిస్తాయి.

కర్బన ఉద్గారాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యాల సాధనకు పెద్ద పోర్టులు ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించుకునేందుకు ఈ మార్గదర్శకాలు ఒక చట్రాన్ని సమకూరుస్తాయి. అంతేకాక హరిత ఉపక్రమణలను

సమీపంనుంచి పర్యవేక్షించి అమలు చేయడం ద్వారా నిర్వహణీయ అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఇవి తోడ్పడుతాయి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓడరేవులన్నీ పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకున్నాయని, మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రకటించిన 'పంచమిత్ర' నిబద్ధతను పాటించడానికి చురుకుగా తోడ్పడుతున్నాయని కేంద్ర మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ తెలిపారు.

హరిత సాగర్ - 2023 మార్గదర్శకాలు పెద్దపోర్టులు నిర్ణీత కాలవ్యవధిలో కర్బన ఉద్గారాలను పరిమాణీకరించే స్థాయిలో తగ్గించేందుకు వీలుగా పెద్ద పోర్టులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని సాధికారత సాధించడానికి తోడ్పడుతాయి.

ఈ మార్గదర్శకాల ఉద్దేశం వ్యర్థాలను తగ్గించడం, పోర్టు కార్యకలాపాల నుంచి వ్యర్థాల విడుదలను పూర్తిగా మానివేయడం, వ్యర్థాల పునర్వినియోగం.

హరిత సాగర్ మార్గదర్శకాలు నిర్వహణీయ లక్ష్యాల సాధన దిశలో గణనీయమైన చర్య అని, అన్ని పోర్టులలో పర్యావరణ హితమైన అభ్యాసాలను, సంప్రదాయాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మార్గదర్శకాలు రూపొందించడం జరిగిందని సహాయ మంత్రి శ్రీ శ్రీపాద నాయక్ తెలిపారు.

కేంద్ర ఓడరేవులు, నోకానిర్మాణం, జలమార్గాల శాఖ కార్యదర్శి శ్రీ సుదాన్షు పంత్ 'దేశంలోని పెద్ద పోర్టులలో నాలుగు దీన్ దయాళ్ పోర్టు, విశాఖపట్నం పోర్టు, న్యూ మంగళూరు పోర్టు మరియు విఓసి పోర్టు ఇదివరకే తమ అవసరాలకు మించి అక్షయ ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తున్నాయని , ఇక ముందు పోర్టులు పర్యావరణ సంబంధ అంశాలలో పర్యావరణ సూచికలలో తమ సామర్థ్యం ఏ మేరకు ఉందో అంచనావేయగలవని అన్నారు.

2022-23లో మంచి పనితీరు కనబరచిన పోర్టులకు 'సాగర్ శ్రేష్ఠ సమ్మాన్' అవార్డులు ఇచ్చారు. పెద్ద పోర్టుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని జనింపజేయడం ద్వారా రానున్న సంవత్సరాలలో మరింత బాగా పనిచేయడాన్ని ప్రేరేపించడానికి ఈ అవార్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

వివిధ నిర్వహణ పరిమితులను సాధించి అసాధారణ ప్రతిభ కనబర్చిన పెద్ద పోర్టులు కాండ్లాలోని దీన్ దయాళ్ పోర్టు, జవహర్ లాల్ నెహ్రూ పోర్టు , కామరాజర్ పోర్టు , పారదీప్ పోర్టు, మార్మగోవా పోర్టులకు అవార్డులు లభించాయి. ఉత్తమపోర్టుగా పారదీప్ పోర్టు ఎంపికైంది.

సుప్రీంకోర్టులో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి ఊరట

న్యూఢిల్లీ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సుప్రీంకోర్టులో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి ఊరట లభించింది. శివసేన వ్యవహారంపై నేడు సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఏక్ నాథ్ షిండే చీఫ్ విఫ్ నియామకం చెల్లదని, అది చట్ట వ్యతిరేకమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్టీలో విభేదాలను పార్టీలోనే పరిష్కరించుకోవాలి తప్ప గవర్నర్ జోక్యం తగదని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. పార్టీ విభేదాలను ప్రభుత్వంపై రుద్దకూడదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ హిమకోహ్లి, జస్టిస్ పీఎస్ నరసింహతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది.

అనర్హత నోటీసులను సవాల్ చేస్తూ తొలుత ఏక్‌నాథ్ షిండే సుప్రీంను ఆశ్రయించారు. షిండేతో ప్రమాణ స్వీకారం, బల నిరూపణకు ఆదేశిస్తూ గవర్నర్ చేపట్టిన చర్యను సవాల్ చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే సైతం సుప్రీంను ఆశ్రయించారు. 2022 ఆగస్టులో రాజ్యాంగ ధర్మాసనానికి నాటి సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం కేసును బదిలీ చేసింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పొందుపర్చిన అనర్హత అంశాలతో పాటు ఆర్టికల్ 226, ఆర్టికల్ 32 సహా అనేక రాజ్యాంగపరమైన అంశాలపై సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్‌ను తొలగించాలంటూ ఒక పిటిషన్ పెండింగులో ఉండగా, ఆ స్పీకర్ అనర్హత అంశాలపై నిర్ణయం తీసుకోవడం కుదరదని షిండే వర్గం వాదించింది.

నబం రెబియా కేసులో సుప్రీంకోర్టు ఇదే విషయాన్ని ఇప్పటికే స్పష్టం చేసింది. సుప్రీంకోర్టులో కేసుపై విచారణ కొనసాగుతుండగానే ఏక్‌నాథ్ షిండే వర్గమే అసలైన శివసేన అంటూ కేంద్ర ఎన్నికల సంఘం తేల్చింది. ఉద్ధవ్ ఠాక్రే తరఫున ప్రముఖ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి, దేవదత్ కామత్ వాదనలు వినిపించారు. షిండే వర్గం తరఫున సీనియర్ న్యాయవాదులు నీరజ్ కిషన్ కౌల్, హరీశ్ సాల్వే, మహేశ్ జెఠ్మలానీ, మనీందర్ సింగ్ వాదనలు వినిపించారు. మహారాష్ట్ర గవర్నర్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు వాదనలు వినిపించారు.

ఈశాన్య రాష్ట్రాల్లో భూమి వినియోగంపై టాస్క్ ఫోర్స్ నియామకం

న్యూఢిల్లీ, మే11:అభివృద్ధి సాధించడానికి భూమి రికార్డుల ఆధునీకరణ, రికార్డుల డిజిటలైజేషన్ అవసరమని "ఈశాన్య రాష్ట్రాల్లో భూ పరిపాలన" అనే అంశంపై ఇటీవల జరిగిన జాతీయ సదస్సు అభిప్రాయపడింది. గౌహతిలో 2003 మే 3,4 తేదీల్లో "ఈశాన్య రాష్ట్రాల్లో భూ పరిపాలన" అనే అంశంపై అస్సాం, త్రిపుర, మిజోరం మరియు మేఘాలయ రాష్ట్రాలకు చెందిన ప్రాదేశిక, స్వయంప్రతిపత్త జిల్లా కౌన్సిల్‌లు జాతీయ సమావేశం జరిగింది. అస్సాం ప్రభుత్వ రెవెన్యూ శాఖ సహకారంతో లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, ముస్సోరి ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. అభివృద్ధి సాధించడానికి భూమి రికార్డుల ఆధునీకరణ, రికార్డుల డిజిటలైజేషన్ అవసరమన్న అభిప్రాయాన్ని సదస్సు వ్యక్తం చేసింది. భూ వనరుల శాఖ కార్యదర్శి శ్రీ అజయ్ టిర్కీ అధ్యక్షతన జరిగిన సదస్సులో భూ వనరుల శాఖ;సంయుక్త కార్యదర్శి శ్రీ సోన్మోని బోరా,అస్సాం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ జ్ఞానేంద్ర దేవ్ త్రిపాఠి, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, ముస్సోరి డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఆనంది,సర్వే ఆఫ్ ఇండియా అదనపు సర్వేయర్ జనరల్ శ్రీ పి.వి. రాజశేఖర్, ప్రపంచ బ్యాంక్ సోషల్ డెవలప్‌మెంట్ సీనియర్ స్పెషలిస్ట్ శ్రీమతి మృదులా సింగ్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్, కర్బీ అంగ్లాంగ్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్, డిమా హసావో అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (అస్సాం) , త్రిపుర గిరిజన ప్రాంతాల అటానమస్ కౌన్సిల్, మిజోరం లై అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్, ఖాసీ హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్, గారో హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్, జైంతియా హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (మేఘాలయ) ప్రతినిధులు జాతీయ సదస్సులో పాల్గొన్నారు.

భూ రికార్డుల అంశంపై తొలిసారిగా జాతీయ స్థాయిలో జరిగిన సదస్సులో ప్రస్తుతం అమలు జరుగుతున్న విధానాలు, భూ రికార్డుల ఆధునీకరణ ,భూ నిర్వహణ వ్యవస్థ, సాంప్రదాయ దేశీయ చట్టాలు, ప్రస్తుతుకం అమలు జరుగుతున్న విధానాలు, భూమి రికార్డుల ఆధునీకరణలో సర్వే ఆఫ్ ఇండియా పాత్ర అనే అంశాలపై చర్చలు జరిగాయి. భూ రికార్డులు , మ్యాప్‌ల కంప్యూటరీకరణ , డిజిటలైజేషన్ కార్యక్రమాలు అస్సాంలోని బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్, కర్బీ అంగ్లాంగ్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మరియు డిమా హసావో అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ పరిధిలోని ప్రాంతాలలో మినహా మిగిలిన ప్రాంతాల్లో పురోగతి సాధించినట్లు సదస్సు గుర్తించింది. బోడోలాండ్ లో త్వరలో భూ విధానం సిద్ధం అవుతుందని భావిస్తున్నారు. కర్బీ అంగ్లాంగ్ ప్రాంతాల్లో సర్వే, సెటిల్‌మెంట్ జరగలేదు. అస్సాం ల్యాండ్ రెగ్యులేషన్ యాక్ట్‌ను దిమా హసావో అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ ఆమోదించింది. త్రిపుర గిరిజన ప్రాంతాల అటానమస్ కౌన్సిల్ పరిధిలో ఎనిమిది జిల్లాలు, 10,000 చ.కి.మీ.భూమి ఆరవ షెడ్యూల్, 10 సంప్రదాయ చట్టాల పరిధిలో ఉన్నాయి. నాన్-కాడాస్ట్రల్ ఏరియాలో ఉన్న ఈ భూముల సర్వే జరగాల్సి ఉంది. లై అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ ప్రాంతంలో ఆరవ షెడ్యూల్‌లో ఉన్నభూముల సర్వే/పునరుద్ధరణ అవసరమని భావించారు. మేఘాలయలోని ఖాసీ హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ ప్రాంతాల్లో ఎక్కువ భూమి ప్రజల యాజమాన్యంలో ఉంది. వార్షిక పట్టాలు జారీ చేసే విధానాన్ని గారో హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ జిల్లా కౌన్సిల్ అమలు చేస్తోంది. మేఘాలయ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ ప్రిపరేషన్ యాక్ట్ 1980 ని జైంతియా హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మేఘాలయ అమలు చేస్తోంది.

సదస్సు నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేసిన భూ వనరుల శాఖ కార్యదర్శి శ్రీ అజయ్ టిర్కీ, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఆనంది ఈశాన్య రాష్ట్రాల్లో స్వయం ప్రతిపత్తి కలిగిన వివిధ జిల్లా కౌన్సిళ్లలో భూ రికార్డుల డిజిటలైజ్ చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భూ రికార్డులను ఆధునీకరించడం ద్వారా డిజిటలైజేషన్ సాధించవచ్చునని అన్నారు. భూ రికార్డుల ఆధునీకరణ, డిజిటలైజేషన్ కోసం చట్ట నిబంధనల ప్రకారం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భూ రికార్డుల ఆధునీకరణ, డిజిటలైజేషన్ కోసం బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ చేసిన ప్రతిపాదనకు భూ వనరుల శాఖ ఆమోదం తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల పరిమాణాన్ని పరిశీలించి ఈశాన్య రాష్ట్రాలలో అధీకృత సంస్థలతో సంప్రదింపులు జరిపిన తర్వాత భూ పరిపాలన కోసం ఒక టాస్క్ ఫోర్స్‌ను భూ వనరుల శాఖ కార్యదర్శి నెలకొల్పుతారని సమాచారం. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరనైజేషన్ ప్రోగ్రామ్ కింద భూ రికార్డుల డిజిటలైజేషన్ మరియు ఆధునీకరణ కోసం తమ ప్రతిపాదనలను పంపవలసిందిగా వివిధ స్వయంప్రతి పత్త జిల్లా కౌన్సిల్‌లను సంయుక్త కార్యదర్శి శ్రీ సోన్మోని బోరా కోరారు. జాతీయ సదస్సు నిర్వహణకు సహకరించిన అస్సాం ప్రభుత్వానికి లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఆనందికి ధన్యవాదాలు తెలిపారు.

స్వస్తిక్ చొరవ కింద జల & పర్యావరణ సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్

న్యూఢిల్లీ, మే11: భారతదేశ శాస్త్రీయంగా ధృవీకరించిన విజ్ఞానాన్ని స్వస్తిక్ (ఎన్‌విఎఎన్‌టిఐకె-శాస్త్రీయయంగా ధృవీకరించిన సామాజిక సంప్రదాయ విజ్ఞానం) పేరిట తెలియచేసే జాతీయ చొరవలో భాగంగా, సిఎస్ఐఆర్ - నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రిసెర్చ్ (ఎన్ఐఎస్‌సిఆర్) జల, జీవావరణ పర్యావరణ సబ్‌కమిటీ తొలి సమావేశాన్ని ఐఐటిట బాంబే, సీనియర్ ప్రొఫెసర్ అయిన ప్రొఫెసర్ బిఎన్ జగతాప్ అధ్యక్షతన మిశ్రిత పద్ధతిలో నిర్వహించింది.

ప్రొఫెసర్ ప్రదీప్ పి ముజుందార్, డాక్టర్ వీరేంద్ర ఎం తివారీ, డాక్టర్ ఎల్ఎస్ రాథోడ్, డాక్టర్ మనోహర్ సింగ్ రాథోడ్, ప్రొఫెసర్ సరోజ్ కె బారీక్, ప్రొఫెసర్ అనిల్ పి జోషి, డాక్టర్ పుష్పేంద్ర కె సింగ్, డాక్టర్ విశ్వజనని జె సత్తిగేరీ సహా ప్రముఖ నిపుణులు ఈ సబ్ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఎన్ఐఎస్‌సిఆర్ నుంచి స్వస్తిక్ బృంద సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. నిపుణులకు ఆహ్వానం పలుకుతూ సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంజన అగర్వాల్ స్వస్తిక్ కార్యకలాపాలు, దాని డిజిటల్ జాడల గురించి సంక్షిప్తంగా పరిచయం చేశారు. సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌సిఆర్, ఐహెచ్‌డ టికెఎస్ అధిపతి డాక్టర్ చారు లత తన ప్రెజెంటేషన్ లో స్వస్తిక్ ద్వారా చేపట్టిన కార్యకలాపాల సంగ్రహావలోనాన్ని ఇచ్చారు.

నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకొని, నీటి పొదుపు, వాన నీటి నిల్వ, ఉపరితల జల నిర్వహణ, నీటి శుద్ధి అంశాలలో భారతీయ సంప్రదాయ విజ్ఞానాన్ని, పద్ధతులను డాక్యుమెంట్ చేసి, వ్యాప్తి చేసేందుకు చర్యలను సూచించారు. తన సంక్షిప్త ప్రెజెంటేషన్ ద్వారా ప్రాచీన భారతదేశంలో జలవాతావరణ శాస్త్రం (హైడ్రాలజీ)కి సంబంధించిన కాలక్రమాన్ని బెంగళూరుల ఐఐఎస్‌సి ప్రొఫెసర్ ప్రదీప్ పి ముజుందార్ అందించారు. జీవావరణ, పర్యావరణం, నిలకడగా ప్రకృతిని, జల సంరక్షణ వెనుక ఉన్న శాస్త్రీయతను అర్థం చేసుకోవలసిన అవసరాన్ని పద్మభూషణ్ ప్రొఫెసర్ అనిల్ జోషి ఉద్ఘోధించారు.

ప్రాచీన జల సంరక్షణ వ్యవస్థలు సమాజానికి ఎంత ముఖ్యమో అవగాహనను సృష్టించి, ప్రోత్సహించాల్సిన అవసరం గురించి ప్రొఫెసర్ సరోజ్ కె బారీక్ వ్యాఖ్యానించారు. ఇందుకు అదనంగా, జీవావరణ పరిరక్షణ చర్యలకు సంబంధించి, పవిత్ర తోపులు, కొండ ప్రాంతంలో వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన సంప్రదాయ విజ్ఞాన పద్ధతులను కూడా చర్చించారు.

నీటి సంరక్షణ, వివిధ పర్యావరణ పద్ధతులపై శాస్త్రీయ ప్రాతిపదికతో భారతీయ సంప్రదాయ విజ్ఞానాన్ని వ్యాప్తి చేసే చర్యలపై బహిరంగ చర్చతో సబ్ కమిటీ సమావేశం ముగిసింది.

దళిత బాంధవుడు కెసిఆర్ -ఖండాంతరాలు దాటిన ప్రభుత్వ దార్శనికత

హైదరాబాద్, మే11:దళిత జనోద్ధరణకు కంకణం కట్టిన తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును బ్రిటన్ సమాజం సైతం పొగుడు తోంది. వివక్షకు గురవుతూ విస్మరించబడిన ఎస్సీ కులాల సమున్నత అభివృద్ధికోసం కేసీఆర్ దార్శనికతను కొనియా డుతూ యూకే పార్లమెంట్ హాల్‌లో కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలు కార్యాచరణ దేశంలో ఇప్పటికే విప్లవాన్ని సృష్టిస్తున్నాయి.

దళిత బహుజన సబ్బండ కులాల అభ్యున్నతికోసం సీఎం కేసీఆర్ కార్యాచరణకు దేశం నలుమూలల నుంచి ప్రశంసలు అందుకుంటు-న్న నేపథ్యంలో తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటింది.

ఇదివరక ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి కార్యాచరణను లేఖ ద్వారా ప్రశంసించిన బ్రిటన్ ఎంపీలు తాజాగా లండన్ ఇతర ప్రాంతాల ప్రజా ప్రతినిధులు, కొంతమంది బ్రిటన్ పౌరులు ఎన్నారైలతో కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ సభను నిర్వహిండం చర్చనీయాంశంగా మారింది.

అంబేద్కర్ యూకే సంస్థ' మరియు 'ప్రవాస భారతీయ సంస్థ' ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కేసీఆర్ కృతజ్ఞత సభ ఘనంగా జరిగింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీర్తి ప్రపంచానికి చాటి చెప్పేలా 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం, తెలంగాణ సచివాలయానికి అంబెడ్కర్ పేరు పెట్టడం, సామాజిక వివక్షకు, అణచివేతకు గురవుతోన్న దళితుల ఉద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుండడం వట్ల తెలంగాణ ప్రభుత్వాన్ని ముఖ్యంగా సీఎం కేసీఆర్‌ను అభినందిస్తూ సభ జరిగింది.

యూకే పార్లమెంట్ కమిటీ-హాల్‌లో ఏర్పాటు- చేసిన కేసీఆర్ కృతజ్ఞత సభకుకు యూకే ఎంపీలు వీరేంద్ర శర్మ, నవేదు మిశ్ర, బారోన్ కుల్దీప్ సింగ్ సహోటతో పాటు పలువురు స్థానిక కౌన్సిలర్లు హాజరయ్యారు.

బ్రిటన్ లో నివసిస్తున్న పలువురు ప్రముఖ ఎన్నారైలతో పాటు-, స్థానిక ప్రవాస సంఘాల నాయకులు, తెలంగాణ ఎఫ్‌డిసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, తదితరులు ఈ కృతజ్ఞత సభకు హాజరై సీఎం కేసీఆర్‌కు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా బ్రిటన్ ఎంపీలు మాట్లాడుతూ, అంటరానితనంపై అలుపెరుగని సమరం చేసిన గొప్ప సంఘసంస్కర్త అంబేద్కర్ గారని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిద"ని వారు తెలిపారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటు-మాత్రమే కాకుండా వారి ఆశయాలకు అనుగుణంగా దళితుల సాధికారత కోసం దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్న తీరు ఎంతో స్ఫూర్తిమంతంగా ఉందని బ్రిటన్ ఎంపీలు కొనియాడారు.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా దళితులు ఆర్థికంగా బలపడడమే కాకుండా సమాజం లో వారికి ఆత్మగౌరవం సముచితంగా పెరుగుతుందని సామాజిక వివక్ష, అసమానతలు తొలిగిపోతాయని బ్రిటన్ ఎంపీలు తెలిపారు.

ఇంతటి గొప్ప కార్యాచరణను అమలు చేస్తున్నతెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కెసిఆర్ ని వారు అభినందించారు.

సామాజిక ఆర్థిక వివక్షను రూపుమాపేదిశగా ఇలాంటి విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తూ భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని బ్రిటన్ ప్రజా ప్రతినిధులు ప్రసంశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ప్రవాస సంస్థల ప్రతినిధులతో పాటు- దళిత్ యూకే నెట్వర్క్ డైరెక్టర్ గజాల షేఖ్, అంబేద్కర్ యూకే సంస్థ ప్రతినిధి సుశాంత్ ఇంద్రజిత్ సింగ్, ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి, ఉపాధ్యక్షుడు నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, టీ-డీఎఫ్ చైర్మన్ కమల్ ఓరుగంటి, స్థానిక కౌన్సిలర్లు ప్రభాకర్ ఖాజా, ఉదయ్ ఆరేటి, కన్సర్వేటివ్ నాయకుడు హరి, శ్రీమతి లోకమాన్య, తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి గర్భిణులు, బాలింతలకు ఇంటికే అంగన్వాడీ సరుకులు..

అమరావతి, మే11:ఏపీలో గర్భిణులు, బాలింతలకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. వారికి ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న సంపూర్ణ పోషణ మరియు సంపూర్ణ పోషణ ప్లస్ కింద సరుకులు మరియు ప్రస్తుతం అందిస్తున్న భోజనానికి సంబంధించిన సరుకులను సైతం ఇక నేరుగా ఇంటికే అందించాలని నిర్ణయించింది. జులై 1 నుంచి సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ కింద బాలింతలు, గర్భిణులకు అందించే పోషకాహారం పంపిణీలో మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీల్లో గర్భిణులు, బాలింతల కు వండి వడ్డిస్తున్న పరిమాణంలోనే ఇంటికే సరుకులు(టేక్ హోం రేషన్)(టీహెచ్‌ఆర్) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి నెలా 1-5 తేదీల్లో మొదటి విడతగా బియ్యం, కందిపప్పు, కోడిగుడ్లు, నూనె, పాలు, రాగిపిండి, అటుకులు, బెల్లం చిక్కీలు, ఎండు ఖర్జూరం అందించనున్నారు. 16-17 తేదీల్లో రెండో విడతగా పాలు, కోడిగుడ్లు, ఇవ్వనున్నారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న 500 గ్రాముల వంతున జొన్న పిండికి బదులుగా కిలో రాగి పిండి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు టెండర్ల నిర్వహణకు అనుమతిస్తున్నట్లు ప్రభుత్వం మరో జీవో జారీ చేసింది.

అమరావతి రైతులకు ఏపీ సర్కార్ మరో షాక్

-అమరావతి రాజధానిలో 268 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ

అమరావతి మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : రాజధాని అమరావతి రైతులకు ఏపీ సర్కార్ మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే ఆర్ - 5 జోన్‌లో (ఖీ-5 జినీనివ) 1,134 ఎకరాలను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న సర్కార్.. ఇప్పుడు తాజాగా మరికొన్ని ఎకరాలను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అమరావతి రాజధానిలో 268 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గురువారం ఉదయం పురపాలక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఈ జీవోను జారీ చేశారు. యన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు 168 ఎకరాలు, గుంటూరు కలెక్టర్‌కు 100 ఎకరాలు కేటాయిస్తూ జీవో విడుదలైంది. రాజధానిలోని బోరుపాలెంలో 2 ఎకరాలు, పిచుకల పాలెంలో 20 ఎకరాలు, అదే గ్రామంలో వేరే బ్లాకులో 81 ఎకరాలు, అనంతవరం లో 64 ఎకరాలు, నెక్కల్లులో వంద ఎకరాలను పేదలకు ప్రభుత్వం కేటాయించింది. సీఆర్డీఏ కమిషనర్ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు యన్టీఆర్, గుంటూరు, జిల్లాల కలెక్టర్‌లకు ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రభుత్వ నిర్ణయంపై రైతుల ఆగ్రహం...

అయితే ప్రభుత్వ తాజా నిర్ణయంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో 1,133 ఎకరాలను రాజధానియేతర పేదలకు కేటాయింపుపై ఒకపక్క సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండగానే.. తాజాగా మరో 268 ఎకరాలను పంచేందుకు సిద్ధమవడం పట్ల మండిపడుతున్న పరిస్థితి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల యంత్రాంగాల నుంచి అర్హులైన వారికి ఇళ్ల పట్టాలను అందించేందుకు సోమవారం ప్రతిపాదనలు వచ్చీ రాగానే మంగళవారం సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఆమోదించడం గమనార్హం. రాజధానిలోని ఎస్-3 జోన్‌లో ఉన్న బోరుపాలెం, పిచ్చుకలపాలెం, అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లోని 268 ఎకరాల భూములకు ధర కట్టి విక్రయించేందుకు తమ సమ్మతిని తెలియచేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పథకం ప్రకారం రాజధాని విధ్వంసానికి పూనుకున్న ప్రభుత్వం.. అందుకు ఇళ్ల స్థలాల అంశాన్ని వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. రాజధాని నగరంలో వివిధ అవసరాల కోసం కేటాయించిన భూములను వరుసగా ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో పంపకానికి సిద్ధం చేస్త

న్యూ ఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్స్‌లో ఏర్పాటైన 'బుద్ధం శరణం గచ్ఛామి' ప్రదర్శనను ప్రారంభించిన శ్రీమతి మీనాక్షీ లేఖి

న్యూఢిల్లీ, మే11: న్యూ ఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్స్‌లో ఏర్పాటైన "బుద్ధం శరణం గచ్ఛామి" ఎగ్జిబిషన్‌ను కేంద్ర విదేశీ వ్యవహారాలు , సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీమతి. మీనాక్షీ లేఖి 2023 మే 10 ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డ్రెపుంగ్ గోమాంగ్ ఆశ్రమానికి చెందిన కుండెలింగ్ తత్సక్ రింపోచే గౌరవ అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ బౌద్ధ సన్యాసులు, రాయబారులు, దౌత్యవేత్తలు,మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బుద్ధ భగవానుడి జీవితం ఆధారంగా రూపొందిన ఎగ్జిబిషన్ బుద్ధ పూర్ణిమ తర్వాత వారంలో ఏర్పాటయింది. బుద్ధ భగవానుడి జీవిత చరిత్రతో పాటు ప్రపంచవ్యాప్తంగా బౌద్ధ కళ, సంస్కృతికి ఉన్న గుర్తింపు, గౌరవం గుర్తు చేసేలా ప్రదర్శన ఏర్పాటయింది. ఆధునిక భారతీయ కళారంగంలో దిగ్గజాలుగా గుర్తింపు పొందిన వ్యక్తులు రూపొందించిన కళాకృతులను దీనిలో ప్రదర్శిస్తున్నారు. బౌద్ధమతం, బుద్ధుని జీవితం ఘట్టాలను విభాగాలుగా ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో ప్రదర్శనకు ఉంచిన ఈ కళాత్మక రూపాలు బౌద్ధమతం చరిత్ర ,తత్వశాస్త్రంలో బౌద్ధమతం ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి.

సీనియర్ బౌద్ధ భిక్షువుల మంత్రోచ్చారణల మధ్య జ్యోతి ప్రజ్వలన, అంగవస్త్ర సమర్పణతో ప్రదర్శన ప్రారంభమైంది. కవితా ద్విబేది తన బృందంతో కలిసి ఒడిస్సీ నృత్య శైలి లో మోక్షం లో మహిళ ప్రాముఖ్యతను తెలియజేస్తూ"శ్వేతా ముక్తి" ప్రదర్శన ఇచ్చారు.

వివిధ దేశాలకు చెందిన బౌద్ధ సంఘాల అధిపతులు, ప్రతినిధులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి గణనీయమైన బౌద్ధ జనాభా ఉన్న నేపాల్, మయన్మార్, మంగోలియా, దక్షిణ కొరియా, థాయిలాండ్, భూటాన్ మొదలైన దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో డెన్మార్క్, గ్రీస్, లక్సెంబర్గ్, జమైకా, పోర్చుగల్, జార్జియా, ఐస్‌లాండ్, ఈక్వెడార్, సిరియా, పెరూ తదితర దేశాలకు చెందిన రాయబారులు,సీనియర్ దౌత్యవేత్తలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీలంక , మయన్మార్ వంటి దేశాలకు చెందిన పెయింటింగ్‌లను ఎగ్జిబిషన్ లో ప్రదర్శనకు ఉంచారు. వివిధ దేశాలకు బౌద్ధమతం వ్యాపించిన తీరును పెయింటింగ్‌ల ద్వారా చూపించారు. బౌద్ధ మతానికి సంబంధించిన వివిధ అంశాలు, కళ,ఆధ్యాత్మిక, జ్ఞానం, కరుణ శాంతి సార్వత్రిక విలువలను పెయింటింగ్‌ల ద్వారా తెలియజేయాలన్న లక్ష్యంతో ఎగ్జిబిషన్ ఏర్పాటయింది.

దిగ్గజ భారతీయ కళాకారుడు నందలాల్ బోస్ బుద్ధుని జీవితం, బోధనలు, ఆధ్యాత్మికత మార్గాన్ని లైన్ డ్రాయింగ్‌ల ద్వారా ఆకట్టుకునే విధంగా రూపొందించారు. నికోలస్ రోరిచ్, బీరేశ్వర్ సేన్ పెయింటింగ్‌ల ద్వారా ప్రకృతి రమణీయమైన హిమాలయాలను తీర్చిదిద్దారు. కార్యక్రమానికి హాజరైన దౌత్య సిబ్బంది బుద్ధుని జీవితం, బుద్ధుడు బోధించిన విలువలు ప్రతిబింబించే విధంగా ఎగ్జిబిషన్ ఉందని పేర్కొన్నారు. ప్రజల కోసం ఎగ్జిబిషన్ జూన్ 10 వరకు నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్స్, ఇండియా గేట్‌లో తెరిచి ఉంటుంది.

రాజస్థాన్, అబు రోడ్ లోని బ్రహ్మ కుమారీల శాంతివన్ కాంప్లెక్స్‌ని సందర్శించిన - ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే11:రాజస్థాన్, అబు రోడ్ లో ఉన్న బ్రహ్మకుమారీల శాంతివన్ కాంప్లెక్స్ ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు సందర్శించారు. సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రి, శివమణి వృద్ధాశ్రమం రెండో దశ, నర్సింగ్ కళాశాల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనను కూడా ప్రధానమంత్రి తిలకించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, బ్రహ్మకుమారీల శాంతివన్ కాంప్లెక్స్ ని అనేక సందర్భాల్లో సందర్శించే అవకాశం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. తాను ఆ ప్రాంతాన్ని సందర్శిస్తున్నప్పుడల్లా ఒక ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని ఆయన చెప్పారు. గత కొన్ని నెలల్లో బ్రహ్మకుమారీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం ఇది రెండోసారి అని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జల్-జన్-అభియాన్ ను ప్రారంభించే అవకాశాన్ని ప్రధానమంత్రి గుర్తు చేసుకుంటూ, బ్రహ్మ కుమారీ స్ సంస్థతో తనకు గల నిరంతర అనుబంధం గురించి, పరమపిత ఆశీర్వాదం, రాజ్య యోగిని దాదీజీ యొక్క ఆప్యాయత గురించి ఆయన ఘనంగా చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రికి శంకుస్థాపన చేశామని, అలాగే శివమణి వృద్ధాశ్రమం, నర్సింగ్ కళాశాల విస్తరణ పనులు జరుగుతున్నాయని ప్రధానమంత్రి తెలియజేశారు. ఇందుకు బ్రహ్మకుమారీస్ సంస్థను ఆయన అభినందించారు.

అమృత్ కాల్ యొక్క ఈ యుగంలో అన్ని సామాజిక, మతపరమైన సంస్థలు పెద్ద పాత్ర పోషించాలని ప్రధానమంత్రి అన్నారు. "ఈ అమృత్ కాల్ దేశంలోని ప్రతి పౌరునికి కర్తవ్య కాలం. దీనర్థం మనం మన బాధ్యతను మూర్తిగా నిర్వర్తించాలి", అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. సమాజం, దేశ ప్రయోజనాల కోసం మన ఆలోచనలు, బాధ్యతల విస్తరణతో పాటుగా ఇది కొనసాగాలని, ఆయన పేర్కొన్నారు. బ్రహ్మకుమారీలు ఒక సంస్థగా సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తారని, ఆయన చెప్పారు. సైన్స్, విద్య, సామాజిక అవగాహనలను ప్రోత్సహించడంలో వారి పాత్ర గురించి కూడా ఆయన వివరించారు. ఆరోగ్యం, సంరక్షణ రంగంలో వారి కృషిని కూడా ఆయన ప్రశంసించారు.

పేద వర్గాల్లో వైద్య చికిత్స పొందాలనే భావనను వ్యాప్తి చేయడంలో ఆయుష్మాన్ భారత్ పాత్ర గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ''దేశం ఆరోగ్య సదుపాయాల పరివర్తనకు లోనవుతోంది" అని, పేర్కొన్నారు. పేద పౌరులకు ప్రభుత్వంతో పాటు, ఇది ప్రైవేటు ఆసుపత్రుల తలుపులు కూడా తెరిచిందని, ఆయన తెలియజేశారు. ఇప్పటికే 4 కోట్ల మందికి పైగా పేద రోగులు ఈ పథకం కింద ప్రయోజనాలను పొందారని, వారికి 80 వేల కోట్ల రూపాయలు ఆదా చేయడంలో ఏ పథకం సహాయపడిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా, జన్ ఔషధి పథకం పేద, తరగతి రోగులకు సుమారు 20 వేల కోట్ల రూపాయలను ఆదా చేసింది. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బ్రహ్మకుమారీల యూనిట్లను ఆయన ఈ సందర్భంగా కోరారు.

దేశంలో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది కొరతను పరిష్కరించడానికి దేశంలో సంభవించిన అపూర్వ పరిణామాల గురించి ప్రధానమంత్రి వివరిస్తూ, గత 9 ఏళ్లలో సగటున ప్రతి నెలా ఒక వైద్య కళాశాల ప్రారంభించినట్లు, తెలియజేశారు. 2014 సంవత్సరానికి ముందు దశాబ్ద కాలంలో 150 కంటే తక్కువ వైద్య కళాశాలలు ప్రారంభం కాగా, గత 9 ఏళ్లలో ప్రభుత్వం 350కి పైగా వైద్య కళాశాలలను ప్రారంభించిందని, ఆయన ఎత్తిచూపారు.

2014 సంవత్సరానికి ముందు, ఆ తర్వాత పోలికను వివరిస్తూ, దేశంలో ప్రతి సంవత్సరం ఎం.బి.బి.ఎస్. కోసం దాదాపు 50 వేల సీట్లు ఉండేవని, అయితే ఇప్పుడు, ఆ సంఖ్య, ఒక లక్షకు పైగా పెరిగిందని, అదేవిధంగా, పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్య దాదాపు 30 వేల నుంచి, ఇప్పుడు 65 వేలకు పెరిగిందనీ, ప్రధానమంత్రి తెలియజేశారు. "ఉద్దేశాలు స్పష్టంగా ఉన్నప్పుడు, అదేవిధంగా, సామాజిక సేవా భావం ఉన్నప్పుడు, అటువంటి తీర్మానాలు తీసుకోబడతాయి, అవి నెరవేరుతాయి", అని ఆయన అన్నారు.

నర్సింగ్ రంగంలో ఉత్పన్నమయ్యే అవకాశాల గురించి ప్రధానమంత్రి వివరిస్తూ, ''వచ్చే దశాబ్దంలో భారతదేశంలో ఉత్పత్తి కానున్న వైద్యుల సంఖ్య స్వాతంత్ర్యం తర్వాత గత 7 దశాబ్దాలలో ఉత్పత్తి అయిన వైద్యుల సంఖ్యతో సమానంగా ఉంటుంది", అని వ్యాఖ్యానించారు. దేశంలో 150కి పైగా నర్సింగ్ కళాశాలలకు ఆమోదం లభించిందనీ, వీటిలో రాజస్థాన్ లోనే 20కి పైగా నర్సింగ్ కళాశాలలు రానున్నాయని, దీని వల్ల రాబోయే సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రికి కూడా ప్రయోజనం చేకూరుతుందనీ, ఆయన వివరించారు.

భారతీయ సమాజంలో మతపరమైన, ఆధ్యాత్మిక సంస్థలు పోషించే సామాజిక, విద్యాపరమైన పాత్ర గురించి, ప్రధానమంత్రి వివరిస్తూ, ప్రకృతి వైపరీత్యాల విషయంలో బ్రహ్మ కుమారీలు అందించిన సహకారాన్నీ, మానవాళి సేవ కోసం సంస్థ యొక్క అంకితభావాన్ని చూసిన అతని వ్యక్తిగత అనుభవాన్నీ, గుర్తు చేసుకున్నారు. జల్ జీవన్ మిషన్, డి-అడిక్షన్ పీపుల్స్ ఉద్యమం వంటి అంశాలను బ్రహ్మకుమారీలు రూపొందించారని ఆయన కొనియాడారు.

బ్రహ్మ కుమారి సంస్థ తాను నిర్దేశించిన అంచనాలను ఎల్లవేళలా అధిగమిస్తోందనీ, "ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్", ''యోగ్-శివిర్'' కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమయంలో, దీదీ జానకీ స్వచ్ఛ భారత్ అంబాసిడర్ గా మారడాన్ని ప్రధానమంత్రి ఇందుకు ఉదాహరణగా చెప్పారు. బ్రహ్మ కుమారీల ఇటువంటి చర్యలు, సంస్థపై తనకున్న విశ్వాసాన్ని రెట్టింపు చేశాయని, తద్వారా కొత్త అంచనాలను నెలకొల్పిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ అన్న గురించి, ప్రపంచ స్థాయిలో మిల్లెట్లకు భారతదేశం అందిస్తున్న ప్రోత్సాహం గురించి, ప్రధానమంత్రిప్రస్తావించారు. ప్రకృతి వ్యవసాయం, మన నదులను శుద్ధి చేయడం, భూగర్భ జలాలను పరిరక్షించడం వంటి కార్యక్రమాలను దేశం ముందుకు తీసుకువెళుతోందని, ఈ అంశాలు వేల సంవత్సరాల నాటి సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడి ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి, తమ ప్రసంగాన్ని ముగిస్తూ, దేశ నిర్మాణానికి సంబంధించిన నూతన అంశాలను వినూత్న రీతిలో ముందుకు తీసుకెళ్లాలని బ్రహ్మకుమారీలను కోరారు. "ఈ ప్రయత్నాలలో మీకు ఎంత సహకారం లభిస్తే, దేశానికి అంతగా సేవ చేయబడుతుంది. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం ద్వారా మనం ప్రపంచానికి 'సర్వే భవన్తు సుఖినః' అనే మంత్రానికి అనుగుణంగా జీవిస్తాం" అని ప్రధాన మంత్రి ముగించారు.

ప్రధానమంత్రి ప్రత్యేక దృష్టి దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి ఊతం ఇస్తోంది. ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, ప్రధానమంత్రి బ్రహ్మ కుమారీల శాంతి వన్ కాంప్లెక్స్ ను సందర్శిస్తారు.

సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రి, శివమణి వృద్ధాశ్రమం రెండో దశ, నర్సింగ్ కళాశాల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. అబూ రోడ్ లో 50 ఎకరాల్లో సూపర్ స్పెషాలిటీ ఛారిటబుల్ గ్లోబల్ ఆసుపత్రి ఏర్పాటు కానుంది. ఇది ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను అందిస్తుంది. ఈ ప్రాంతంలోని పేదలకు, ప్రత్యేకించి గిరిజన ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది.

వయోవృద్ధుల పోషణ, పిర్యాదులకై వెబ్ పోర్టల్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా, 11 మే 23, (నేటి నిజం ప్రతినిధి):తెలంగాణ వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ సూచనల మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , అడిషినల్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే వయోవృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నిరాదరణకు గురైన తల్లి దండ్రులు లేదా వయోవృద్ధుల పోషణ సంరక్షణ చూసుకొని పిల్లలపై ఆన్లైన్ లో సినియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసెస్ మోనిటరింగ్ సిస్టం వెబ్ పోర్టల్ tsseniorcitizens.cgg.gov.in లో పిర్యాదు చేయాలని చెప్పారు. వయోవృద్ధులు మొబైల్ ఫోన్ , ఆన్లైన్ కేంద్రాల ద్వారా ఈ వెబ్ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అప్పిలేట్ ట్రిబ్యునల్ కలెక్టర్ కు ఫిర్యాదులు నమోదు చేసుకునే వీలుందన్నారు. ఈ వెబ్ పోర్టల్ లో నమోదైన ఫిర్యాదులు ఈ మోడలింగ్ సిస్టం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని చెప్పారు. వయో వృద్ధులు పిర్యాదులు నమోదు చేసే విధానం లో ఇబ్బంది ఉంటే వయోవృద్ధుల హెల్ప్ లైన్ 14567 ని సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారిణి పి.రమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రమ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నరేష్ పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు.. 'దోస్త్' షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, మే11:డిగ్రీ కోర్సుల్లో ఆన్‌లైన్ ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యాశాఖ మండలి గురువారం విడుదల చేసింది. ఉతన్న విద్యాశాఖ మండలి చైర్మన్ లింబాద్రి షెడ్యూల్‌ను విడుదల చేశారు. మూడు విడుతల్లో డిగ్రీ ప్రవేశాల దోస్త్ ప్రక్రియ సాగుతుందన్నారు. ఈ నెల 16 నుంచి జూన్ 10 వరకు దోస్త్ రిజిస్ట్రేషన్లు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 20 నుంచి జూన్ 11 వరకు వెబ్ ఆప్షన్‌లు ఇవ్వాలని, జూన్ 16న మొదటి విడతలో డిగ్రీ సీట్ల కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 16 నుంచి 26 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుందన్నారు.

16 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుందని, జూన్ 30న రెండో విడతలో సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. జూలై 1 నుంచి 5 వరకు మూడో విడత రిజిస్ట్రేషన్లు, ఒకటి నుంచి 6 వరకు వెబ్ ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని, జూలై 10న మూడో విడత సీట్లు కేటాయించనున్నట్లు వివరించారు. మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, రెండు, మూడో విడుతలో రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 17 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ వెల్లడించారు.

మునిసిపల్ పాఠశాలలు విలీనంపై హైకోర్టు స్టే

అమరావతి, మే11:ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జగన్ సర్కార్‌కు ఎదురు దెబ్బ తగిలింది. మున్సిపల్ పాఠశాలలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోపై హైకోర్టు స్టే విధించింది. రాష్ట్ర ప్రభుత్వ గతేడాది జూన్‌లో మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణ ను పాఠశాల విద్యాశాఖకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో 84ను విడుదల చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎంటీఎఫ్) అధ్యక్షులు రామకృష్ణ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మునిసిపల్ పాఠశాలల పర్యవేక్షణ, నిర్వహణను పాఠశాల విద్యా శాఖ స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి తమ సమస్యలు పెరిగాయని ఎంటీఎఫ్ నాయకులు వాపోతున్నారు. అయితే ఎంటీఎఫ్ అధ్యక్షులు రామకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలోనే మున్సిపల్ పాఠశాలలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది.

తెలంగాణలో ఉప్పుడు బియ్యం కొనేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ..

న్యూఢిల్లీ, మే11: తెలంగాణ రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 2021-22 రబీ పంట కాలానికి 15 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్‌ను తెలంగాణ రైతుల నుంచి సేకరించేలా అనుమతివ్వాలని గత నెల తాను రాసిన లేఖపై వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారని ఆయన తెలిపారు. 2021-22 (రబీ), 2022-23 (ఖరీఫ్) పంట కాలాలకు సంబంధించి మొత్తం 13.73 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ రైస్ సేకరణకు, లక్ష్యానికి తగినట్లుగా మిగిలిన బియ్యాన్ని రా రైస్ రూపంలో నిర్దేశించిన గడువులోపు ఎఫ్‌సీఐకు అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిస్తూ నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు. అంతేకాక తెలంగాణ రైతులను దృష్టిలో ఉంచుకుని 2021-22 రబీ కాలానికి రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి బియ్యం అందించటానికి ఉన్న గడువును ఇప్పటికే పలుమార్లు పెంచినప్పటికీ ఫలితం లేదని, చివరగా మరో అవకాశం ఇవ్వమని తాను చేసిన విజ్ఞప్తి మేరకు గడువును ఈనెల 31కి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

కనీస మద్దతు ధర చెల్లించి తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వం అత్యధిక మొత్తంలో బియ్యాన్ని సేకరిస్తోందని చెప్పారు. పెరుగుతున్న సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని పదే పదే చెబుతున్నా ఆ దిశగా చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనేక సార్లు గడువు పెంచినా, గత సంవత్సరం రబీ పంట కాలానికి సంబంధించిన బియ్యాన్ని ఈ సంవత్సరం రబీ పంటకాలం పూర్తయినా అందించలేకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. వీటికి తోడు అక్కడక్కడ కొంతమంది మిల్లర్లు అడ్డదారిన స్లిప చేస్తున్న రీసైకిల్డ్ బియ్యాన్ని అరికట్టడంలో కూడా తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. కనీసం ఇకనైనా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమయానికి ధాన్యాన్ని సేకరించి, అందుకు తగినట్టుగా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకుని, రీసైకిల్డ్ బియ్యం సరఫరాను అరికట్టి ఒప్పందం మేరకు ఎఫ్‌సీఐకి సకాలంలో బియ్యాన్ని అందించడంలో నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి తెలంగాణ సర్కారుకు సూచించారు.

కేంద్ర బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

-జాతీయ బీసీ కమిషన్‌ను కలిసిన సుధాకర్ ముదిరాజ్

హైదరాబాద్ మే 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):దేశంలోని 56% జనాభా గల బీసీల అభివృద్ధికై కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ హంసరాజ్ గంగారామ్ ను బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పగడాల సుదర్శన్ ముదిరాజ్ విజ్ఞప్తి చేసారు. గత 75 సంవత్సరాలుగా ఈ దేశంలో 56% జనాభా గల బీసీలకు విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం.ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు వారి వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కానీ ఈ దేశంలో బీసీ కులాలకు ఏ రంగంలో కూడా వాటా దక్కలేదు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బీసీ కమిషన్ జోక్యం చేసుకొని బీసీలకు అన్ని రంగాల్లో వాటా ఇవ్వాలని చైర్మన్ కోరారు.

నేషనల్ టెక్నాలజీ డే 2023ను పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే11: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 మే 11 వ తేదీ ఉదయం 10.30 గంటలకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్లో నేషనల్ టెక్నాలజీ దినోత్సవం 2023 ను పురస్కరించుకుని ఒక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. నేషనల్ టెక్నాలజీ దినోత్సవం 25 వ సంవత్సరం సందర్భంగా మే 11 నుంచి 14 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల ప్రారంభ సూచికగా కూడా ఇది ఉంటుంది.

కీలక సైంటిఫిక్ ప్రాజెక్టులు: జాతీయ టెక్నాలజీ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి దేశంలో పలు శాస్త్ర , సాంకేతిక పురోగతికి సంబంధించిన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి వాటిని జాతికి అంకితం చేయనున్నారు. వీటి విలువ సుమారు 5800 కోట్ల రూపాయల వరకు ఉండనుంది. ప్రధానమంత్రి దార్శనికత అయిన ఆత్మనిర్భర్ భారత్కు అనుగుణంగా వీటిని చేపట్టడం జరుగుతోంది. దేశంలోని శాస్త్రవిజ్ఞాన సంస్థలను బలోపేతం చేసేందుకు దీనిని ఉద్దేశించారు. ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్న ప్రాజెక్టులలో లేజర్ ఇంటర్ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటరీ?ఇండియా, (లిగో?ఇండియా), హింగోలి, హోమి బాబా కాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ సెంటర్, జాట్ని, ఒడిషా, టాటామెమోరియల్ హాస్పిటల్ , ముంబాయి ప్లాటినం జూబ్లీ బ్లాక్ ఉన్నాయి. లిగో ?ఇండియాను మహారాష్ట్రలోని హింగోలిలో అభివృద్ధి చేయనున్నారు. ఇది ప్రపంచంలో గల అతి కొద్ది లేజర్ ఇంటర్ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటరీలలో ఒకటి.ఇది అత్యంత సున్నిత ఇంటర్ఫెరోమీటర్. బ్లాక్ హోల్స్,న్యూట్రాన్ స్టార్స్ వంటి పెద్ద ఖగోళ భౌతిక వస్తువుల అనుసంధాన సమయంలో 4 కిలోమీటర్ల పొడవుతో వెలువడే తరంగాలను గుర్తించగల అత్యంత సున్నిత ఇంటర్ఫెరోమీటర్. లిగో?ఇండియా అమెరికాలో పనిచేస్తున్న ఇటువంటి రెండు అబ్జర్వేటరీలతో కలిసి పనిచేస్తుంది. అందులో ఒకటి హాన్ ఫోర్డ్లో ఉండగా మరోకటి లూసియానాలోని లివింగ్స్టన్లో ఉంది.

ప్రధానమంత్రి జాతికి అంకితం చేయనున్న ప్రాజెక్టులలో ఫిషన్ మాలిబ్డినం ?99 ఉత్పత్తి ఫెసిలిటి, ముంబాయి, రేర్ ఎర్త్ పర్మినెంట్మాగ్నెట్ ప్లాంట్ ,విశాఖపట్నం, నేషనల్ హాడ్రాన్ బీమ్ థెరపీ ఫెసిలిటీ, నవీ ముంబాయి, రేడియోలాజికల్ రిసెర్చ్ యూనిట్, నవీ ముంబాయి, హోమి బాబా కాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం, ఉమన్, చిల్డ్రన్ కాన్సర్ హాస్పిటల్ బిల్డింగ్ నవీ ముంబాయి ఉన్నాయి. రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్స్ ప్రాథమికంగా విదేశాలలో తయారవుతున్నాయి. రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్ల తయారీ

సదుపాయాన్ని విశాఖపట్నంలోని బాబా అటామిక్ రిసెర్చ్ సెంటరల్ లో అభివృద్ధి చేయడం జరిగింది. ఈ ఫెసిలిటీని దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో, దేశీయ వనరులనుంచి తీసిన రేర్ ఎర్త్ మెటీరియల్తో ఈ ఫెసిలిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫెసిలిటీతో ఇండియా రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్లు ఉత్పత్తి చేసే దేశాల సరసన చేరుతుంది. టాటా మెమోరియల్ సెంటర్,నవీ ముంబాయి కి చెందిన నేషనల్ హాడ్రన్ బీమ్ థెరపీ ఫెసిలిటీ అత్యధునాతన ఫెసిలిటీ. ఇది కచ్చితమైన రీతిలో ట్యూమర్ పై రేడియేషన్ను ప్రసరింపచేస్తూనే, పక్కన ఉన్న భాగాలకు మామూలు డోస్ను అందిచేలా చూస్తుంది. లక్షిత టిష్యూకు తగిన మోతాదులో రేడియేషన్ అందించడం వల్ల రేడియేషన్ చికిత్సతో తలెత్తే ఇతర ఇబ్బందులను ఇది తొలగిస్తుంది.

ఫిసన్ మాలిబ్డినమ్ ?99 ప్రొడక్షన్ ఫెసిలిటీ బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ ట్రాంబే క్యాంపస్ లో ఏర్పాటైంది. మాలిబ్డినమ్ ?99 అపూది టెక్నీటియమ్ ?99 ఎం కు పేరెంట్. దీనిని కాన్సర్ను తొలిదశలోనే గుర్తించే 85 శాతం ఇమేజింగ్ ప్రాసెస్లలో వాడుతారు. అలాగే గుండెజబ్బుల గుర్తింపులో వాడుతారు. ఈ ఫెసిలిటీ ఏడాదికి 9 నుంచి 10 లక్షల మంది పేషెంట్ స్కాన్ లను చేయగలుగుతుంది. పలు కాన్సర్ ఆస్పత్రులు, ఫెసిలిటీలకు శంకుస్థాపన చేయడంతో కాన్సర్ చికిత్సా సదుపాయాల వికేంద్రీకరణతోపాటు

దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రపంచశ్రేణి కాన్సర్ చికిత్సా సదుపాయాలు ఏర్

నేడు గుజరాత్‌ను సందర్శించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే11:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మే నెల 12వ తేదీ నాడు గుజరాత్ ను సందర్శించనున్నారు. ఉదయం పూట దాదాపు గా 10:30 గంటల వేళ లో గాంధీనగర్ లో జరిగే 'అఖిల భారతీయ శిక్షా సంఘ్ అధివేశన్' లో ప్రధాన మంత్రి పాల్గొంటారు. ఆ తరువాత, ఆయన గాంధీ నగర్ లోనే మధ్యాహ్నం 12 గంటల వేళ కు వివిధ ప్రాజెక్టుల ను ప్రారంభించడం తో పాటు శంకుస్థాపన కూడా చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ల విలువ దాదాపు గా 4400 కోట్ల రూపాయలు గా ఉంది. మధ్యాహ్నం ఇంచుమించు 3 గంటల వేళ కు గిఫ్ట్ సిటీ ని ప్రధాన మంత్రి సందర్శిస్తారు.

అభివృద్ధి పథకాల కు ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన

గాంధీ నగర్ లో ఏర్పాటైన ఒక కార్యక్రమం లో భాగం గా, 2450 కోట్ల రూపాయల కు పైగా విలువైన అభివృద్ధి పథకాల ను ప్రధాన మంత్రి ప్రారంభించడం తో పాటు శంకుస్థాపన కూడా చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల లో పట్టణాభివృద్ధి విభాగం, నీటి సరఫరా విభాగం, రహదారి మరియు రవాణా విభాగం, గనులు మరియు ఖనిజాల విభాగం ల ప్రాజెక్టు లు కూడా ఉన్నాయి.

ప్రారంభించనున్న ప్రాజెక్టుల లో బనాస్ కాంతా జిల్లా లో అనేక గ్రామాల కోసం ఉద్దేశించినటువంటి త్రాగునీటి సరఫరా పథకాల సామర్థ్యాన్ని వృద్ధి చేయడం, అహమదాబాద్ లో సది ఫ్లై ఓవర్ బ్రిడ్జి, నరోదా జిఐడిసి లో మురుగునీటి సేకరణ సంబంధి నెట్ వర్క్, అహమదాబాద్ లో మరియు మహెసాణా లో మురుగు శుద్ధి ప్లాంటు లు, దహెగామ్ లో సభాభవనం తదితర పథకాలు ఉన్నాయి. శంకుస్థాపన జరుగనున్న ప్రాజెక్టుల లో జూనాగఢ్ జిల్లా లో బల్క్ పైప్ లైన్ ప్రాజెక్టు, గాంధీనగర్ జిల్లా లో నీటిసరఫరా పథకాల సామర్థ్యాన్ని వృద్ధి చేయడం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం, జలాన్ని పంపిణీ చేసేందుకు స్థాపించిన నూతన కేంద్రం వంటి వాటితో పాటు వివిధ పట్టణ ప్రణాళిక సంబంధి రహదారులు కూడా ఉన్నాయి.

'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' (పిఎమ్ఎవై - గ్రామీణ మరియు పట్టణ) ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేయనున్నారు. దీనితో పాటు, ఈ పథకం లో భాగం గా నిర్మాణం జరిగిన సుమారు 19,000 ఇళ్ళ తాలూకు 'గృహ ప్రవేశం' కార్యక్రమం లో కూడా ఆయన పాలుపంచుకొంటారు. ఈ కార్యక్రమం లో, పథకం లబ్ధిదారుల కు ఇళ్ళ తాళం చెవుల ను ప్రధాన మంత్రి అందజేస్తారు. ఈ ప్రాజెక్టు ల మొత్తం వ్యయం దాదాపు గా 1950 కోట్ల రూపాయలు గా ఉంది.

గిఫ్ట్ సిటీ లో ప్రధాన మంత్రి

గాంధీనగర్ లోని 'గుజరాత్ ఇంటర్ నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ' (జిఐఎఫ్ టి సిటీ) ని ప్రధాన మంత్రి సందర్శిస్తారు. ఆయన తన సందర్శన క్రమం లో జిఐఎఫ్ టి సిటీ లో నిర్మాణాధీన ప్రాజెక్టుల స్థితి ని సమీక్షించనున్నారు. జిఐఎఫ్ టి ఐఎఫ్ఎస్ సి లో సభ్యత్వం కలిగివున్న సంస్థ ల ప్రతినిధుల తో ఒక సమావేశం ఏర్పాటైంది. ఈ కార్యక్రమం లో ఆ సంస్థల ప్రతినిధుల అనుభవాల ను మరియు గిఫ్ట్ సిటీ భావి ప్రణాళికల ను ప్రధాన మంత్రి అడిగి తెలుసుకొంటారు. ప్రధాన మంత్రి ఆ నగరం లోని కీలక మౌలిక సదుపాయాల ను కూడా సందర్శించనున్నారు, ఆ మౌలిక సదుపాయాలలో 'అండర్ గ్రౌండ్ యుటిలిటీ టనల్' ఇంకా 'ఆటోమేటెడ్ వేస్ట్ కలెక్షన్ సెగ్రిగేశన్ ప్లాంట్' లు ఉన్నాయి.

అఖిల్ భారతీయ శిక్షా సంఘ్ అధివేశన్

ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేశన్ యొక్క 29వ ద్వైవార్షిక (ప్రతి రెండు సంవత్సరాల కు ఒక సారి జరిగేటటువంటి) సమావేశం 'అఖిల్ భారతీయ శిక్షా సంఘ్ అధివేశన్' లో ప్రధాన మంత్రి పాలుపంచుకోనున్నారు. ఈ సమావేశం యొక్క ఇతి వృత్తం గా 'టీచర్స్ ఆర్ ఎట్ ది హార్ట్ ఆఫ్ ట్రాన్స్ ఫార్మింగ్ ఎడ్ యుకేశన్' (విద్య రంగం లో చోటు చేసుకొనే మార్పు లలో కేంద్ర స్థానం గురువుల దే) ఉండబోతోంది.

పదవ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

-106 మంది విద్యార్థులకు 10 జిపిఏ

కరీంనగర్, మే11: (నేటినిజం ప్రతినిధి): పదవ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం సృష్టించింది. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలు వెలువడగా అల్ఫోర్స్ గ్రూఫ్ అఫ్ స్కూల్కు చెందినటువంటి 106 మంది విద్యార్థులు విశేష ప్రతిభతో 10 జిపిఏ సాధించారు. 96 మంది విద్యార్థులు 9.8 జిపిఏ, 77 మంది విద్యార్థులు 9.7 జిపిఏ, ఒక విద్యార్థి 9.6 జిపిఏ, 71 మంది విద్యార్థులు 9.5 జిపిఏ సాధించారు. 9 జిపిఏ 463 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూఅల్ఫోర్స్ గ్రూఫ్ అఫ్ స్కూల్లో పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల ఇంతటి ఘన విజయంను సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తూ తెలంగాణలో అల్ఫోర్స్ మరోసారి సత్తాను చాటిందన్నారు. అత్యుత్తమ జిపిఏలు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను అణిముత్యాలను అభినందించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, ప్రతి సంవత్సరము అల్ఫోర్స్ విజయపరంపరను కొనసాగించడానికై ఆహోర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ గ్రూఫ్ అఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గల్ఫ్ దేశాలలో ఉపాధి పేరిట మోసాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మే11:(నేటినిజం ప్రతినిధి): విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్లేవారికి నకిలి ఏజెంట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతూ వివిధ కేసుల్లో ఉన్న వారికి సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూజిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు విదేశాల్లో ఉద్యోగ అవకాశం కోసం, ఉపాధి కోసం గల్ఫ్ పోవు అభ్యర్థులకు నకిలీ వీసాలు ఇచ్చి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి ఇక్కడి నుండి గల్ఫ్ దేశాలకి పంపిస్తారని అన్నారు. అక్కడికి అప్పులు చేసి వెళ్లిన తరువాత కంపనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా, అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతునాయన్నారు.

ఇలాంటి మోసాలకు పాల్పడే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం చేయడంతో పాటు వారిపై పీడీ ఆక్ట్ పెటడం, హిస్టరీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో గతంలోజ్ ప్రస్తుతం ఏజెంట్లగా చెలామణి అవుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేవడం జరిగింది అన్నారు. నకిలీ ఏజెంట్లకు సంబంధించిన సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు జనవరి నుండి 14 మంది నకిలీ ఏజెంట్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగ, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీల మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా ఎస్పీ కోరారు. జిల్లాలో ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అధికారి ఫోన్ నెంబర్ 8712656411 కి నేరుగా ఫోన్ కాల్ ద్వారా పిర్యాదు చేస్తే ఆ పిర్యాదుపై తగిన రీతిలో విచారణ జరిపి, నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉపాధి,ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్ళేవారు జిల్లాలోని ఏజెంట్లను సంప్రదించే ముందు వారికి సంబంధించిన పూర్తి వివరాలు అనగా ప్రభుత్వ ఏజెంట లేదా నకిలీ ఏజెంట అతని మీద ఎలాంటి కేసులు ఉన్నాయా మొదలగు సమాచారం ఈ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ నాగేంద్రచరి, రవికుమార్, సిఐలు కరుణాకర్, ఉపేందర్, అనిల్ కుమార్, ఏజెన్సీల సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించడమే లక్ష్యం-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, మే11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో 13 లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానను శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబుమాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని తెలిపారు. ప్రతీ పౌరునికి నాణ్యమైన ఉచితమైన వైద్యం దీర్ఘకాలికంగా అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. వేములవాడ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసారని గొప్పగా సేవలు అందిస్తున్నారని అన్నారు.

అలాగే పల్లె దవాఖాన, బస్తీ దవాఖానలు పెట్టి సామాన్యులకు వైద్యం మరింత చేరువయ్యేలా సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభిస్తున్నామని అన్నారు. వేములవాడ పట్టణంలో భక్తులు అధికంగా వస్తారని వారు అనుకోకుండా అనారోగ్యానికి గురైతే తక్షణమే వైద్యం అందేవిధంగా పల్లె దవాఖానలో సేవలు అందిస్తారని అన్నారు. అవసరమైతే 100 పడకల ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో 30 ప్రాథమిక హెల్త్ సబ్ సెంటర్ల భవనాలకు రు. 6 కోట్లు మంజూరీ చేసిన మంత్రి హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి సుమన్ మోహన్ రావు, ప్రముఖ ఎన్ఆర్ఐ జువ్వాడి శ్రీనివాస రావు, కౌన్సిలర్స్ ఇప్ప పుల్ల అజయ్, నరాల శేఖర్, మారం కుమార్, సిరిగిరి చందు, యాచమనేని శ్రీనివాస్ రావు, బి ఆర్ఎస్ నాయకులు పుల్కం రాజు, పోలాస నరేందర్, గూడూరి మధు, డాక్టర్స్ రవీందర్, దివ్యశ్రీ, కో ఆప్షన్ మెంబెర్స్ కట్కూరి శ్రీనివాస్, సర్వర్ బాబును పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన అధ్యయనం యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లను నివారించడంలో క్రాన్బెర్రీస్ ప్రభావం

హైదరాబాద్, మే11:చాలా కాలంగా క్రాన్‌బెర్రీ ప్రోడక్టులు యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్లను నివారించగల వాటి సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి. నివారించడంలో క్రాన్‌బెర్రీస్ ప్రభావాన్ని గుర్తించడానికి బహుళ రాండమైజ్డ్ కంట్రోల్డ్ ట్రయల్స్ ఫలితాలను కొత్త సమగ్ర అధ్యయనం విశ్లేషించింది.

ఈ అధ్యయనం కోక్రాన్ డేటాబేస్ ఆఫ్ సిస్టమాటిక్ రివ్యూస్ 2023లో ప్రచురించబడింది, ఇందులో 8,857 మంది పాల్గొన్న 50 ఖీఅులు ఉన్నాయి, ఇవి క్రాన్‌బెర్రీలో ప్రోయాంతోసైనిడిన్స్ ఉన్నట్లు కనుగొన్నాయి. జ్యూస్, మాత్రలు లేదా క్యాప్సూల్స్ వంటి మూత్రాశయ గోడలకు అంటుకునే బ్యాక్టీరియాను అడ్డుకొని, నిర్దిష్ట సమూహాలలో సంభావ్యతను తగ్గిస్తుంది. పునరావృత ఉన్న మహిళలు, లు ఉన్న పిల్లలు మరియు మూత్రాశయ రేడియోథెరపీ వంటి మూత్రాశయ ఇంటర్వెన్షన్లను అనుసరించి యు టి లకు గురయ్యే వ్యక్తులు క్రాన్‌బెర్రీ ఉత్పత్తులను తినేటప్పుడు యు టి లలో తగ్గుదలని చూశారు.

చికిత్సలో క్రాన్‌బెర్రీ ఉత్పత్తులు యాంటీబయాటిక్స్ లేదా ప్రోబయోటిక్‌లకు ప్రత్యామ్నాయం కాదని గమనించడం ముఖ్యం.

ప్రముఖ డైటీషియన్, హోలిస్టిక్ హెల్త్ కన్సల్టెంట్ మరియు ప్రముఖ రచయిత్రి కవితా దేవగన్, ఇలా అన్నారు. "పరిశోధకుల ప్రకారం, క్రాన్‌బెర్రీస్‌లోని అధిక స్థాయి సమ్మేళ మూత్ర నాళాల గోడలకు నిర్దిష్ట బ్యాక్టీరియా అతుక్కోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అతుక్కోకపోవడం వలన బాక్టీరియా మూత్ర నాళం యొక్క శ్లేష్మ ఉపరితలంపై సోకదు, తద్వారా ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రాథమికంగా, క్రాన్బెర్రీ ఖంఅ లు యాంటీబయాటిక్ వంటి బ్యాక్టీరియాను చంపవు, కానీ ఇన్ఫెక్షన్ ప్రక్రియలో ప్రారంభ దశలో జోక్యం చేసుకుంటాయి. ఈ అంటువ్యాధులు సంభవించకుండా నిరోధించబడినందున అంతిమంగా తక్కువ యాంటీబయాటిక్స్ అవసరమవుతాయి. తక్కువ యాంటీబయాటిక్స్ అంటే మంచి ప్రోబయోటిక్ గట్ బ్యాక్టీరియాకు తక్కువ నష్టం మరియు యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అభివృద్ధిని తగ్గించడం.

" నిరోధించడంలో సహాయపడతాయి", అని ఎం.ఎస్. దేవగన్ జోడించారు.

రేవూరి సురేందర్ అన్న ఆశయాల సాధన కోసం పని చేస్తాం

-పార్టీ కోసం ఆయన చేసిన త్యాగం నేటి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం

-పార్టీ పటిష్టత కి ఆయన చేసిన సేవలు మరువలేనివి

-బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా, 11 మే 23, (నేటి నిజం ప్రతినిధి):కామారెడ్డిలో కాషాయ జెండా రెప రెప లాడించడానికి పోరాటం చేస్తున్న క్రమంలో నరహంతక నక్సలైట్ల తూటాలకు బలైన మహోన్నత శిఖరం రేవూరి సురేందర్ అన్న గారి వర్ధంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లీ వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రేవూరి సురేందర్ అన్న గారి ఆశయాల సాధన కోసం పని చేస్తామని అన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన త్యాగం నేటి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. పార్టీ పటిష్టత కి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఆయన చూపిన బాటలో నడిచి కామారెడ్డిలో కాషాయ జండా ఎగర వేస్తాం అని అన్నారు.

దళితుల ఆర్థిక స్వావలంబన కోసమే దళిత బంధు

-శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, మే11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 డైరీ ఫామ్ ను, సాయి రక్ష డాబా స్కీములో భాగంగా వేములవాడ సమీపంలో నవీన్ సెంట్రింగ్ షాప్ పట్టణం 2వ వార్డ్ శాత్రాజ్ పల్లిలో శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణా రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళిత బంధు ప్రత్యేకం అని, దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంభనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మరో 110 కోట్లతో 1,100 యూనిట్లను శాసనసభ్యులకు మంజూరు చేశారని, వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పట్టుదల, నైపుణ్యంతో ఈ స్కీమును మరింత ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. బ్యాంక్ లింకేజ్ లేకుండా నడుస్తున్న స్కీమ్ దలితబందేనన్నారు. మరో 1100 యూనిట్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని లబ్దిదారులు ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రముఖ ఎన్ఆర్ఐ జువ్వాడి శ్రీనివాస రావు, కౌన్సిలర్స్ జయ సలీం , సిరిగిరి చందు, నరాల శేఖర్, ఇప్ప పుల్ల అజయ్, యాచమనేని శ్రీనివాసరావు, కో ఆప్షన్ మెంబెర్స్ కట్కూరి శ్రీనివాస్ , సర్వర్ బాబు ను, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మీ పదవీ విరమణ అనంతర జీవితం మరియు పిల్లల ఉన్నత విద్య కోసం తగిన కార్పస్‌ను నిర్మించేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఐదు విషయాలు

-పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు మరియు సి ఈ ఓ నవీన్ కుక్రేజా

హైదరాబాద్, మే11: నూక్లియర్ కుటుంబాల పెరుగుదల, పెరుగుతున్న ఆయుర్దాయం, ఆరోగ్య సంరక్షణ వ్యయం మరియు ప్రభుత్వ నిధులతో వృద్ధాప్య సమయం లో తగిన ఆరోగ్య సంరక్షణ లేకపోవడం వల్ల పదవీ విరమణ చేసిన వారిలో ఆర్థిక అభద్రత భావం పెరిగింది. పదవీ విరమణ పొందిన వారికి లేదా తమ పదవీ విరమణకు చేరువలో ఉన్నవారికి పెరుగుతున్న మరో ఆందోళన ఏమిటంటే, తమ పిల్లల ఉన్నత విద్య కోసం పొందిన విద్యా రుణాల వల్ల ఎదురవుతున్న రుణ భారం. ఈ కారణాలు తగిన కార్పస్‌ను సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను సైతం పెంచాయి ఒకరి పదవీ విరమణ తర్వాత జీవితం మరియు పిల్లల ఉన్నత విద్య కోసం కార్పస్‌ను నిర్మించడంలో మీకు సహాయపడే ఐదు కీలక అంశాలు... మీ లక్ష్య కార్పస్‌ను అంచనా వేయండి: తల్లిదండ్రులు తమ పిల్లల కెరీర్ ఎంపికలను అంచనా వేయడం కష్టతరమైనప్పటికీ, ఒకరు ఇప్పటికీ 2 లేదా 3 కెరీర్ ఎంపికలను ఊహించవచ్చు భారతదేశంలో ఉన్నత విద్య పరం గా గత 2 దశాబ్దాలుగా విపరీతమైన ద్రవ్యోల్బణం కనిపిస్తుంది. ఇది ఇంకా పెరిగే అవకాశాలు వున్నాయి. మీ పిల్లల ఉన్నత విద్య కోసం కనీసం 10% అధిక ద్రవ్యోల్బణం పరిగణ లో కి తీసుకోవాలి. పిల్లల ఉన్నత విద్యా కార్పస్‌ను రూపొందించడానికి అవసరమైన నెలవారీ సహకారాన్ని కనుగొనడానికి ఆన్‌లైన్ SIP కాలిక్యులేటర్‌లను ఉపయోగించండి. మీ పదవీ విరమణ కార్పస్‌ను అంచనా వేయడానికి, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న వివిధ పదవీ విరమణ కాలిక్యులేటర్‌ల సహాయం తీసుకోండి. ఈ తరహా కాలిక్యులేటర్‌లు మీకు మరింత వాస్తవిక గణాంకాలను రూపొందించడంలో సహాయపడతాయి. ముందుగా పెట్టుబడి పెట్టడం ప్రారంభించండి: మీ పదవీ విరమణ కార్పస్ లేదా మీ పిల్లల ఉన్నత చదువు కోసం కార్పస్ ముందుగానే ప్రారంభించడం వలన మీరు ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఉదాహరణకు, 12% జూ.జీ. వార్షిక రాబడిని ఊహిస్తే, 30 ఏళ్ల వ్యక్తి 60 ఏళ్ల వయస్సు వచ్చే సమయానికి రూ. 2 కోట్ల రిటైర్‌మెంట్ కార్పస్‌ను నిర్మించడానికి నెలవారీ SIP సహకారం రూ. 5,800 అవసరం. అయితే, అతను 10 సంవత్సరాల తర్వాత ఈక్విటీ ఫండ్స్‌లో తన పెట్టుబడిని ప్రారంభించినట్లయితే, అదే రాబడి రేటును ఊహించి, 60 సంవత్సరాల వయస్సులోపు అదే కార్పస్‌ను నిర్మించడానికి అతనికి నెలవారీ SIP సహకారం రూ. 20,300 అవసరం. ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టండి: ఈక్విటీ అసెట్ క్లాస్‌గా స్వల్పకాలంలో చాలా అస్థిరతను కలిగి ఉంటుంది, రిటైల్ పెట్టుబడిదారులకు, ఈక్విటీకి సంబంధించిన ఉత్తమ సాధనం ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్. ఈక్విటీ ఫండ్‌లు తమ పెట్టుబడిదారులకు తగిన వైవిధ్యత, పెట్టుబడి సౌలభ్యం మరియు ప్రొఫెషనల్ ఫండ్ మేనేజ్‌మెంట్ వంటి కీలక ప్రయోజనాలను చాలా తక్కువ ఖర్చుతో అందిస్తాయి.

అగ్రహారం డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి

-కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మే11:(నేటినిజం ప్రతినిధి): కళాశాల విద్యాశాఖ ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థుల ప్రాజెక్టు ప్రథమ బహుమతిని సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. కళాశాలకు చెందిన కామర్స్ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం మల్లారెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు వి సుష్మ ఎం లహరిక ఈ రాజేష్ జి యశ్వంత్ పి అనిరుద్ లు "పర్సెప్షన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ టువార్డ్స్ డిజిటల్ పేమెంట్స్ - ఏ స్టడీ ఆఫ్ సిరిసిల్ల టౌన్" అనే అంశంపై రూపొందించిన స్టడీ ప్రాజెక్టులో ఇటీవల రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై హైదరాబాదులోని ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాల నాంపల్లి నందు విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమర్పించి, న్యాయ నిర్ణేతలు సహ విద్యార్థుల పర్యవేక్షకుల మన్ననలను పొందారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన 23 కామర్స్ ప్రాజెక్టులలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థుల ప్రాజెక్టు ప్రథమ స్థానం సాధించడం విశేషమని పర్యవేక్షకులు డాక్టర్ ఎం. మల్లారెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ చెల్లింపుల పట్ల సిరిసిల్ల పట్టణంలోని వీధి వ్యాపారుల అవగాహన, వారు ఉపయోగిస్తున్న వివిధ డిజిటల్ వాలెట్లు డిజిటల్ చెల్లింపులలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుపుతూ వాటికి పరిష్కారం మార్గాలను తమ ప్రాజెక్టు ద్వారా నివేదించారు. ఈనెల 16వ తేదీన హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఏర్పాటు చేయబోయే కార్యక్రమంలో వీరు బహుమతిని స్వీకరించబో తున్నారు. రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన కామర్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం మల్లారెడ్డి, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్, జిజ్ఞాస సమన్వయకర్త డాక్టర్ అఫ్సారి ఉస్మాని, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ ఎన్ రమాదేవి, డాక్టర్ ఎం ప్రభాకర్, కే రాజేష్, డాక్టర్ ఎన్ శ్రీనివాసులు, వై నారాయణ, వై నరసయ్య, డాక్టర్ కేవై కరుణజ్ ఏవో అంజాద్ అలీ, కే మధుబాబు, ఎం దీపికజ్ ఆర్ అర్జున్, ఎం డి ఫకీర్ బాబా, ఎల్ రమేష్ బాబు, రమేష్ శర్మ, నిర్మల, గోపికృష్ణ, శాంతి కుమార్, రాధలు విద్యార్థులు అభినందించారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.